


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 30-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 253 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విశాఖలో సీఎం జగన్‌కు ఘన స్వాగతం



- పార్టీ నేతలు, శ్రేణులు, అభిమానుల స్వాగతాంజలి
- విమానాశ్రయంలోనే ముఖ్య సమావేశం
- అనంతరం నేవల్ స్వర్ణ జయంతి ఆడిటోరియానికి పయనం
- ఈస్ట్రన్ నేవల్ కమాండ్ సమావేశానికి హాజరు
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరు
- సీఎం విశాఖ రావడం రెండోసారి





విశాఖ సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శనివారం విశాఖ విమానాశ్రయంలో పార్టీ నేతలు, శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రికి ఎంపీ విజయసాయి రెడ్డి, మంత్రులు అవంతి శ్రీనివాస్, మోపిదేవి వెంకటరమణ, ధర్మాన కృష్ణదాస్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు చెట్టి ఫాల్గుణ, అదీప్ రాజ్, కన్నబాబు, గొల్ల బాబూరావు, గుడివాడ అమర్నాథ్, తిప్పల నాగిరెడ్డి, ప్రభుత్వ విప్ ముత్యాల నాయుడు, మాజీ విప్ ద్రోణంరాజు శ్రీనివాస్, చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ, నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, పార్టీ నగర అధ్యక్షులు శ్రీనివాస్ వంశీకృష్ణ, పార్టీ సీనియర్లు మళ్ల విజయ్ ప్రసాద్, కేకే రాజు, కుంభా రవిబాబు, అల్ఫా కృష్ణ, అక్కరమాని విజయనిర్మల తదితరులు ఉన్నారు.

కాగా విమానాశ్రయంలోనే పార్టీ నాయకులు, అధికారులు, ఇతర ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. అనంతరం రోడ్డు మార్గాన తూర్పు నావికాదళ ప్రధాన కేంద్రంలోని స్వర్ణ జయంతి ఆడిటోరియానికి చేరుకుని... అక్కడ జరిగే ఈస్ట్రన్ నేవల్ కమాండ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్, చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్‌తో జగన్ భేటీ కాగా. అనంతరం కల్వరి వద్ద ఉన్న అరిహంత్ డైనింగ్ హాల్‌లో విందులో పాల్గొంటారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి తాడేపల్లి బయల్దేరి వెళతారు. కాగా ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ జగన్ నగరానికి రావడం ఇది రెండోసారి.

తూర్పు నావికాదళం అధికారులతో రాజ్‌నాథ్ భేటీ

తూర్పు నావికాదళం అధికారులతో రక్షణమంత్రి రాజ్‌నాథ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో నేవీ అధికారులు కరణ్‌బీర్‌సింగ్,

తరువాయి 2లో..

## తీవ్రవాదం, జాతివివక్షకు
# చెక్‌చెప్పాలి

- విజయవంతంగా ముగిసిన జపాన్ పర్యటన
- అమెరికా, భారత్‌మధ్య వాణిజ్య ఒప్పందాలు
- జీ-20 సమ్మిట్‌లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: ఒసాకాలో 14వ జీ20 సమ్మిట్‌తో పాటు పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ తిరిగి శనివారం న్యూఢిల్లీ బయల్దేరారు. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యాలయం ట్విటర్లో ప్రకటించింది. కాగా మూడు రోజుల జపాన్ పర్యటన సందర్భంగా ప్రధాని మొత్తం 9 ద్వైపాక్షిక సమావేశాలు, వివిధ దేశాలతో మూడు సంయుక్త సమావేశాలు నిర్వహించారు. కాగా ఈ సమావేశాలన్నిటిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సమావేశమే హైలైట్‌గా నిలిచింది. ప్రధాని మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన తొలి సమావేశం కావడంతో దీనికి అత్యంత ప్రాధాన్యత చేకూరింది. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు ఇరు దేశాధినేతలు అంగీకరించారు.

కాగా జీ-20 సమావేశాలతో పాటు మరో ఐదు కీలక సమావేశాల్లో ప్రధాని పాల్గొన్నారు. వియత్నాం ప్రధాని నుయెన్ జువాన్ ఫుక్‌తో పాటు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు డేవిడ్ మల్పాస్, సింగపూర్ ప్రధాని లీ సీన్ లూంగ్, ఇటలీ అధ్యక్షుడు

తరువాయి 2లో..

## పుస్తక పఠనంతో విజ్ఞానం పెంచుకోండి



హైదరాబాద్: నిత్యం సామాజిక మాధ్యమాల్లోనే ఉంటూ సమయాన్ని వృథా చేసుకోకుండా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంపై దృష్టిసారించాలని యువతకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ హోంమంత్రి మహమూద్ అలీ, ఓయూ వీసీ రామచంద్రం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన

తరువాయి 2లో..

## విభజన సమస్యల పరిష్కారమే ధ్యేయం

### తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారుల కీలక భేటీ

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. గత సమావేశానికి కొనసాగింపుగా విభజన సమస్యలపై మరోసారి చర్చలు జరపనున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆదేశాల మేరకు విభజన సమస్యల పరిష్కారం, ఇతర అంశాలపై చర్చించేందుకు అధికారులు శనివారం సమావేశమయ్యారు. ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజేయ కల్లంతో పాటు తెలంగాణ సీఎస్ ఎస్కే జోషి, ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జులై 3న గవర్నర్ నరసింహన్ సమక్షంలో ఇరు రాష్ట్రాల సీఎస్‌లతో పాటు ఉన్నతాధికారులు సమావేశం జరగనుంది. ఈ లోగా కొన్ని అంశాలను పరిష్కరించుకొనేలా వాతావరణం కల్పించే దిశగా ఈ భేటీలో చర్చించనున్నట్టు సమాచారం.

## నదుల అనుసంధానం ఎందుకు ఆపారు?

### మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ: హైదరాబాద్‌లో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశంపై మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పందించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గోదావరి-కృష్ణా నదుల అనుసంధానంపై ఈ సమావేశంలో జగన్ ఎందుకు మాట్లాడలేదని మండిపడ్డారు. గత నాలుగేళ్లలో 263 టీఎంసీల నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణాకు మళ్లించినట్లు తెలిపారు. బహుదా-వంశధార-నాగావళి లింక్ పనులను ఎందుకు ఆపారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రపై జగన్‌కు ఎందుకంత కోపమని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులను ఎందుకు నిలుపుదల చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ విషయంలో జగన్ మౌనం.. రాష్ట్ర రైతాంగానికి మంచిది కాదని హితవు పలికారు. గోదావరి-పెన్నా అనుసంధానం పనులను ఎందుకు ఆపారన్న ఉమా.. కృష్ణానది వరదను ఒడిసిపట్టే వైకుంఠాపురం బ్యారేజి పనులను ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. రాయలసీమ రైతులు ఏం అన్యాయం చేశారని గోదావరి-పెన్నా అనుసంధానం పనులు ఆపారన్నారు. రివర్స్ టెండరింగ్ వంటి సుభాషితాలు ఏపీ బోర్డర్ దాటితే ఎందుకూ పనికి రావడంలేదన్నారు. 512 టీఎంసీల నికర జలాలపై ఏపీకి ఉన్న హక్కులను కాపాడుకోవాలన్నారు. ఆల్మట్టి గేట్లు ఎత్తు పెంచాలని కర్ణాటక, మహారాష్ట్ర కలిసి పోరాడుతున్నాయని, దీనిపై జగన్ ఏం సమాధానం చెబుతారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేశామని మరణించే వరకు గర్వంగా చెప్పుకుంటామని దేవినేని ఉమా స్పష్టం చేశారు.




## ఆర్టీసీ విలీనానికి ప్రభుత్వం కృషి

- కార్మికులు ఎవ్వరూ అధైర్యపడొద్దు
- ఐదు నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభం



శ్రీకాకుళం: శ్రీకాకుళం నుంచి పాతపట్నం, శ్రీకాకుళం నుంచి బొబ్బిలి మధ్య నూతనంగా ఐదు ఆర్టీసీ బస్సులు వేశారు. రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారామ్, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ శనివారం ఈ బస్సులను నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా

తరువాయి 2లో..

### ప్రజా సమస్యల పరిష్కారానికే
# ప్రజాదర్బార్



అమరావతి: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం సహా సత్వర పరిష్కారంపై ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టి సారించారు. దీనికోసం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్‌ను నిర్వహించాలని నిర్ణయించారు. రోజూ ఉదయం గంటపాటు సామాన్య ప్రజలను కలిసి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక గుంటూరు జిల్లా తాడేపల్లిలో నివాసం ఉంటున్నారు. దీంతో ప్రజలు తమ సమస్యలు తెలియజేసేందుకు పెద్ద ఎత్తున అక్కడికి తరలివస్తున్నారు. కాంట్రాక్ట్,

తరువాయి 2లో..



# మానవత 'మూర్తీ'భవించిన మిమ్స్....







విజయనగరం : అతనిపేరు అల్లూరి మూర్తి రాజు...పేదల వైద్యంపై ..వారి కష్టాలపై....వారి ఆరోగ్య సమస్యలపై నిత్యం ఆలోచించి తనవంతు ఈ సమాజానికి ఏం చేయాలన్న తలంపులోంచి పుట్టిందే..మిమ్స్....రోగులపట్ల ఆప్యాయత...వారూ కూడా తన కుటుంబంభ్యులే అనే భావన నిత్యం తనలో మెదులుతుంది. అందుకే ఆ అంకితభావంతో వారిపట్ల చూపుతున్న ఆదరణకు ప్రతిరూపంగా మిమ్స్ అవతరించింది. జనరల్ ఆసుపత్రికి వైద్య, ఆరోగ్య సేవలతోపాటు గర్భిణీలపై అతను చూపించిన కరుణ వల్ల ఎందరో కృతజ్ఞతాపూర్వకంగా పిల్లలు ఎదిగిన తర్వాత కూడా అక్కడకు విచ్చేస్తారు. సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలు అతి తక్కువ ఖర్చుకు అందింస్తున్న మిమ్స్ ఉత్తరాంధ్రాకే కాదు ఉభయ రాష్ట్రాలకు, ఒరిస్సాకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాది. మూత్రకోశ వ్యాధి నిపుణులు, చిన్న పిల్లల శస్త్రచికిత్స నిపుణులు, ఇలా గుండె జబ్బులు, మెదడు,నరాలు,జీర్ణకోశ వ్యాధి నిపుణులు అన్నిరంగాల్లో నిపుణులచే పరీక్షలు, వైద్యం, చికిత్సలు అత్యధునికి వైద్య పరికరాలతో అందిస్తోంది. సి.టి.ఇ, జిఇ,-16, స్లైన్, లైట్‌సేర్, డిజర్‌లేజర్, అల్ట్రాసౌండ్, 4డి, 3డి, ఇలాస్ట్రాగ్రాఫీ, ఫ్రాక్టనల్‌సిఒ 2, లాజర్‌సిస్టమ్, డిఎల్‌సిఓ పరికరాలతో పాటు ఎనట్టిఆర్ వైద్యసేవ, ఇహెచ్‌ఎస్, ఐఎస్ఐ, డబ్ల్యుజెహెచ్‌ఎస్ సేవలు ఉచితంగా అందిస్తోంది. అంబులెన్స్ 24గంటలు అందుబాటులో ఉంటుంది. గర్భిణీలను ఆదరించే కన్న తల్లి పథకం:లాభేక్షతో వైద్యం అందుతున్న ఈరోజుల్లో మానవతా దృక్పధంతో..సేవ చేయాలనే గర్భవతిగా వచ్చిన ఆడపడుచులకు కాన్పు అయ్యేవరకు ప్రతినెలా వైద్య పరీక్షలు, మందుల్లో 20శాతం రాయితీ, స్కానింగులు ఉచితం, అవసరాన్ని బట్టి వైద్య సేవలన్ని ఉచితం, సుమారు 6వేల రూపాయల వరకు అన్ని మిమ్స్ భరించాలని అల్లూరి మర్తి రాజు వారి సంకల్పంతో దానికి కన్నతల్లి పథకం అని పేరుపెట్టి నిత్యం వేలాదిమందికి సేవలు అందిస్తున్నారు. బిడ్డపుట్టి ఇంటికి వెళ్ళేసమయంలో బిడ్డకు కావలసిన మందులు, కిట్స్ ఉచితంగా అందిస్తారు. ఏ ప్రభుత్వం ఈ పథకం ఆచరించకముందే తాను ఆదర్శంగా నిలిచారు. ఉద్యోశ్రీ, అఎస్ఐసి, అన్ని భామాపథకాల సౌలభ్యం ఉంది. ఉచిత నేలత్ర శస్త్రచికిత్సలు..కుటుంబ నియంత్రణ చికిత్సలు జాతీయ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తారు. ముఖ్యంగా అన్నిగ్రూపుల బ్లడ్ కాంపోనెంట్స్ ఇక్కడ లభ్యమౌతాయి. 770 పడకలు వైద్య కళాశాల,11 శస్త్రచికిత్సా విభాగాలు, అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా ఆసుపత్రి ప్రాంగణంలోకి వెళ్తే మనకు గెస్ట హౌస్‌లు, ఉన్నత శ్రేణి హెూటల్స్ గుర్తుకువస్తాయి. ప్రతి అడుగులోనూ పచ్చదనం పరిమళిస్తుంది. ప్రతివార్డు పరిశుభ్రతకి అర్ధాన్ని చెబుతుంది. తగినంత ఆక్సిజన్ అందించాలన్న వారి ఆలోచనకు తగ్గట్టుగా ఒక పర్యాటకకేంద్రంగా ఉంటుంది. ఆసుపత్రి ..వైద్యం..రోగులున్నారన్న భావన రాదు. నేడు వారి మనవడు ప్రవీణ్‌వర్మ తాత ఆశయాలకు తగ్గ విధంగా వాటిని పరిరక్షిస్తూ...ఆసుపత్రిని కంటికిరెప్పలా కాపాడుతూ నిరంతరం అదే ధ్యాసలో పనిచేస్తుంటారు. మిమ్స్ చైర్మన్‌గా మూర్తిరాజు పేరుచెబితే.. .ప్రవీణ్‌వర్మని పర్యాయపదంగా పిలుస్తారు. అందుకే అక్కడ ధనానికి...బేషజనానికి...తావు ఉండదు. అక్కడకు వెళ్ళి వైద్యం చేసుకునేవారు...తమ ఇంటినుంచి మరలా మరో ఇంటికి వచ్చేమనే భావిస్తారు. ఆసుపత్రి ...రోగం అనే విషయాలు గుర్తుకురావు. మానసిక ప్రశాంతతో ..సంపూర్ణ ఆరోగ్యంతో వెళు తుంటారు. వారు వెళుతున్నప్పుడు..వారిలో ఉన్న సంతృప్తి..కృతజ్ఞతను చూసిన వారికే చెప్పలేని ఆనందం కల్గుతుంది. మరి అన్ని సేవలు అందిస్తున్న మిమ్స్‌కు వారేమిచ్చి రుణం తీర్చుకోగలరు?

## పశుగ్రాసాల లభ్యత, భద్రతపై పాడి రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అనూష

నర్సీపట్నం : పశు సంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ వారు సంయుక్త ఆధ్వర్యంలో నాలెడ్జ్ ఆన్ వీల్స్ అనే కార్య క్రమంను శనివారం నర్సీపట్నం మండలం నీలంపేట గ్రామం లో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో చెట్టుపల్లి పశువైద్యా ధికారి డాక్టర్ అనూష పశు గ్రాసాల లభ్యత, భద్రత అనే అంశం మీద రైతులకు అవ గాహన కల్పించారు. పాల దిగుబడి, వెన్న శాతం పెరగ డానికి చేపట్టాల్సిన చర్యలను సూచిం చారు. అలాగే రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సమాచార సేవలు, పశు వైద్య శిభిరాలు వీడియో కాన్ఫరెన్స్‌లను రైతులు వినియోగించు కోవాలన్నారు. పాడి రైతులకు సలహాలు, సూచనలు మేరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-419-8800ను ఉపయోగించు కోవాలని రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఆర్గనైజర్ వి.వెంకటరాము రైతులను కోరారు. ఈ కార్య క్రమంలో విఆర్‌పి ఎస్.నూక రత్నం, నారాయణ రావు, విఆర్‌పి రైతులు పాల్గొన్నారు.

## ఆరుకోర్సులతో నూతన కళాశాల: మంత్రి బొత్స



విజయనగరం : జిల్లాలోని చీపురుపల్లి నియోజకవర్గం మొరక ముడిదాంలో రాష్ట్ర పురపాలక ప్టణాభివృద్ధి శాఖామాత్యులు బొస సత్యనారాయణ క్తొగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళశాలను శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు మూడు ఎకరాలు భూమిని సేకరిస్తే 2 కోట్ల నిధులతో పారిశ్రామిక సంస్థలతో మంజూరు చేసి ఆధునాతన భవనాలు నిర్మిస్తానని హామి ఇచ్చారు. రెండు సైన్స్, రెండు ఆర్ట్స్, రెండు సాంకేతిక విద్యకోర్సులు కలిపి మొత్తం ఆరుకోర్సులతో నూతన కళాశాల ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారు లందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కల్టెక్టర్ ఎం.హరి జవహర్‌లాల్, డిసిఎంఎస్.చైర్మన్ పెదబాబు, ఆర్డీఓ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 4న జగన్నాధస్వామి యాత్ర



విజయనగరం : స్థానిక సంతపేటలో శ్రీజగన్నాధస్వామి ఆల యంలో జూలై 4 నుండి 12వ తేదీ వరకు శ్రీజగన్నాధస్వామి వారి రధాయాత్ర మహెూత్సవాలు నిర్వహిస్తున్నామని సేవా సమితి కార్యదర్శి కె.ప్రకాష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయ శాఖ శ్రీజగన్నాధస్వామి సేవాసమితి ఆధ్వర్యంలో ఒకటవ నుండి మూడురోజులు స్వామివారికి కళావాహనం, జల, క్షీర, ధాన్యాధి, పంచశయ్యాదివాసములు నిర్వహిస్తామన్నారు. 3వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీసుబధ్రాకళ్యాణం, 4వ తేదీ శ్రీజగ న్నాధ, బలభద్ర, సుబధ్ర సమేత రధారోహణ, 12న తిరుగు రధాయాత్ర(మారురధాయాత్ర) వైభవంగా నిర్వహిస్తామని భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి కృషకు పాత్రులు కాగరని తెలిపారు.

## నోట్ బుక్స్ పంపిణీ

భీమునిపట్నం : భీమిలి మండలం తాటితూరు ఎం.పి.పి స్కూల్ లో శనివారం స్కూల్ పిల్లలకు రోటరీ క్లబ్ విశాఖపట్నం వారు పోర్ట్ సిటీ టీం సుమారు పదివేలు విలువ గల నోట్ పుస్తకాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ ఎస్.రమేష్, కార్యదర్శి నగేష్, ఎంపిటిసి,స్కూల్ హెచ్ ఎం ఉమాదేవి, గోపాలరావు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన మలేరియా మాసోత్సవాలు



విశాఖ సిటీ: మలేరియా మాసోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఆధ్వర్యంలో కెడిపియం హై స్కూల్లో 8, 9 తరగతి విద్యార్థులకు దోమలు ద్వారా వ్యాపించే వ్యాధులు, ఆ వ్యాధులు ప్రబల కుండా, ఇంటా, బయట పరిసరాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు అను అంశంపై శనివారం వ్యాస రచన పోటీ నిర్వహించారు, . విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు, ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్యం నాయుడు, సైన్స్ టీచర్ శ్రీదేవి, మలేరియా సూపర్ వైజర్లు టి. శంకర్రావు, ఉదయ్, హెల్త్ అసిస్టెంట్స్ రాజేష్, గణేష్, వేణు కుమార్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విల్లూరు చిన్నతల్లి ట్రస్ట్ పుస్తకాల వితరణ



విశాఖపట్నంః గ్రేటర్ విశాఖ 28వ వార్డు పరిధిలో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లిపురం జి.వి.ఎం.సి. మోడల్ స్కూలులో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, బిస్కెట్ పేకెట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేతులమీదుగా 200 మంది విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులందరూ ఉన్నతంగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచిపేరు తెచ్చే విధంగా తయారవ్వాలని ఆయన అన్నారు. 28వ వార్డులో ట్రస్ట్ ద్వారా సంఘసేవా కార్యక్రమాలు చేయడంలో మొట్ట మొదటి వ్యక్తిగా విల్లూరి డాక్టర్ చక్రవర్తి వుంటారని ఆయన అభినందిస్తూ ఇటువంటి మరెన్నో సంక్షేమ సేవా కార్యక్రమాలు చేయాలని కొనియాడారు. మరియు విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు టి.డి.పి. జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, అందుచేతనే నేను కూడా ప్రభుత్వ స్కూలు అనగా ప్రేమసమాజంలో చదువుకొని ఒక లాయర్గా ఎదిగానని ఆయన చెప్పారు. తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూల్స్ కు అధిక ఫీజులు చెల్లించి, చదివిస్తున్నారు. మరొక అతిథి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోలిదాసు కృష్ణమూర్తి మాట్లాడుతూ విల్లూరి చినతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ చక్రవర్తి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్స్, పెన్లు, రబ్బర్లు ఉచితంగా పంపిణీ చేయడం హర్షదాయకం. అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పది. విద్యలేనివారి జీవితం శోభించదు. విద్యావ్యాప్తికి దోహదపడుతున్న విల్లూరి డాక్టర్ చక్రవర్తికి ప్రత్యేక అభినందనలు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించినందుకు మధ్యాహ్న భోజనం, ఇస్కాన్ సంస్థ ద్వారా ప్రభుత్వం అందజేస్తుంది. అట్లాగే వారానికి మూడుసార్లు పౌష్టికాహారంగా 3 గుడ్లను ఇవ్వడం జరుగుతుంది. ఉత్తమ విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇచ్చి, ఉత్తమ చదువులు చదివేలాగ అధ్యాపకులకు ఆదేశాలు జారీ చేసారు. అందులో భాగంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులకు 90% ఉత్తీర్ణత లేకుంటే అధ్యాపకులను చర్యతీసుకునేటట్లు ఆదేశాలు జారీ చేసారు. అప్పటి నుండి ప్రభుత్వ స్కూల్లో అత్యధిక శాతం 90%గా ఉత్తీర్ణత వస్తుంది. ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయిని కె.కె.ఎం.లక్ష్మి మరియు ఎం.వి.వి.ఎస్.మూర్తి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు విల్లూరి తిరుమల దేవి, ఉపాధ్యాయురాళ్ళుజె.వి.జె.భారతి, బి.హారిక, ఎస్.కె.గౌష్యా బేగం, సీనియర్ తెలుగుదేశం నాయకులు దాసన సత్యనారాయణ, అత్తిలి శంకరరావు, ఫుజ్జీరెహ్మాన్, వి.రాము, వి.సూర్యారావు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## తీవ్రవాదం, జాతివివక్షకు చెక్ చెప్పాలి

గిసప్పే కోంటే, చిలీ అధ్యక్షుడు సెబాస్టియన్ పినెరా తదితరులతో ప్రధాని సమావేశం అయ్యారు. జీ-20 సమ్మిట్‌లో ప్రధాని మోదీ ఉగ్రవాదం, అవినీతి నిర్మూలన అంశాలనే ప్రధానంగా ప్రస్తావించారు. మానవానికి పెనుముప్పు ఉగ్రవాదమేననీ.. తీవ్రవాదం, జాతివివక్షకు ఊతమిచ్చే అన్ని మాధ్యమాలకు చెక్ పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## పుస్తక పఠనంతో విజ్ఞానం పెంచుకోండి

విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై ఉపరాష్ట్రపతి దిశానిర్దేశం చేశారు. పుస్తక పఠనంతో విజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఎక్కడికి వెళ్లినా మాతృభాషను, మాతృభూమిని మరచిపోవద్దన్నారు. స్వచ్ఛభారత్ అందరి బాధ్యత అన్నారు. గొప్ప కలలు కనండి.. వాటిని కష్టపడి సాధించుకోండి అని విద్యార్థులకు ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ విలీనానికి ప్రభుత్వం కృషి



వారు మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇప్పటికే ఈ విషయంపై మూడు కమిటీలు వేయడం జరిగిందన్నారు. త్వరలోనే నివేది కలుకూడా ప్రభుత్వానికి అందనున్నాయని, కమిటీ సూచనల మేరకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కార్మికులు ఎవ్వరూ అధైర్య పడొద్దని సీఎం సరైన నిర్ణయమే తీసు కుంటారని వారు హామీ ఇచ్చారు. అనం తరం జిల్లాకు సంబంధించి బస్సులు, సిబ్బంది వివరాలను రీజినల్ మేనేజర్ అప్పన్నను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు సహా వివిధ రంగాలకు చెందిన వారు వీరిలో ఎక్కువగా ఉంటున్నారు. వ్యక్తిగత సమస్యలు, తమ ప్రాంత సమస్యలను పరిష్కరించాలని సామాన్య ప్రజలు సైతం వినతి పత్రాలతో వస్తున్నారు. వచ్చిన వారందరి నుంచీ నెలరోజులుగా ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు వినతులు తీసుకుంటున్నారు. చాలా మంది నేరుగా సీఎం జగన్‌ను కలిసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రజల విన్నపాలు తెలుసుకున్న సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించాలని నిర్ణయించారు. జులై 1న ప్రజాదర్బార్ ప్రారంభానికి మహూర్తంగా నిర్ణయించారు. ఆలోపు తగిన ఏర్పాట్లు చేయాలన్న సీఎం ఆదేశాలతో ఇప్పటికే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. క్యాంపు కార్యాలయం ప్రవేశమార్గం వద్ద ఓవైపు షెడ్డును నిర్మించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి అక్కడ వేచి ఉండే అవకాశం కల్పిస్తారు. మంచినీటి సదుపాయం, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు. జులై 1 నుంచి రోజూ ఉదయం 8గంటల తర్వాత గంట పాటు సీఎం జగన్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, స్వయంగా వారి సమస్యలు తెలుసుకుంటారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాతే సీఎం.. రోజువారీ అధికారిక కార్యక్రమాలు, శాఖాపరమైన సమీక్షల్లో పాల్గొంటారని అధికారిక వర్గాలు తెలిపాయి.

## విశాఖలో సీఎం జగన్‌కు ఘన స్వాగతం

అతుల్‌కుమార్ జైన్, మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపీ సత్యనారాయణ, కలెక్టర్ వినయ్, సీపీ మీనా పాల్గొన్నారు. ఐఎన్ఎస్ డేగలో రాజ్‌నాథ్ సింగ్ గౌరవవందనం స్వీకరించారు. ఈఎన్‌సీ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విందుకు రాజ్‌నాథ్ హాజరైయ్యారు.

మహారాష్ట్రలో దారుణం

## గోడ కూలి 17 మంది మృతి

పుణె: మహారాష్ట్రలో పెను విషాదం చోటు చేసుకుంది. పుణెలోని కుంద్వాలో భారీ వర్షం ధాటికి ఈ తెల్లవారుజామున గోడకూలి 17 మంది మృతి చెందారు. మృతుల్లో నలుగురు చిన్నారులు, ఓ మహిళ ఉన్నారు.

గోడ కూలి కాంప్లెక్స్ పక్కనే వలస కూలీలు నివసిస్తున్న రేకులషెడ్లపై పడింది. తెల్లవారు జామున ఘటన జరగడంతో ఆసమయంలో అందరూ నిద్రిస్తున్నారు. దీంతో వారంతా విగతజీవులయ్యారు. మృతులంతా బిహార్, బెంగాల్‌కు చెందిన భవన నిర్మాణ కూలీలే నని అధికారులు తెలిపారు. గత రెండు రోజులుగా మహారాష్ట్రలో వర్షాలు కురుస్తున్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరినా అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. శిథిలాల కింద కార్లు, ఆటోలు చిక్కుకున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, స్థానిక పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రొక్లెయిన్ సాయంతో శిథిలాలను తొలగిస్తున్నారు.

## విద్యార్థులు సమాజంలో కీలక పాత్ర పోషించాలి



విశాఖ సిటీః విద్యార్థులలోని ప్రతిభా పాటవాలను ప్రోత్సహించి భావి సమాజంలో వారు కీలక పాత్ర నిర్వహించాలనే ఆశయంతో ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు వారు ప్రతీ సంవత్సరం తమ సభ్యులు మరియు తమ ఉద్యోగుల పిల్లలలో పదో తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్ పరీక్షలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తు న్నారు. ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం అనగా 2019 మార్చి/ ఏప్రిల్ నెలల్లో నిర్వ హించిన పరీక్షల్లో ప్రతిభకనబరచిన 468 విద్యార్థులకు రూ. 17.84 లక్షల విలువ గల నగదు బహుమతులు ప్రకటించారు. ఈ సందర్భంగా విశాఖలోని బి ఆర్ అంబేద్కర్ భవన్ నియర్ బుల్లయ్య కాలేజీ విశాఖపట్నంలో ఈ బహుమతి ప్రధాన కార్యక్రమం అత్యంత వేడుకగా నిర్వహించ బడింది.

ముందుగా విశాఖ నగర పరిధి లో గల బ్రాంచీలకు సంబంధించిన 226 విద్యార్థులకు రూ. 8.66 లక్షల బహుమతులు అందజేయడం జరిగింది.

ఈ సమావేశానికి బి సుజాత (బోర్డు అఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ , ప్రాంతీయ తనిఖీ అధికారిని, విశాఖపట్నం), బి.లింగేశ్వర రెడ్డి (జిల్లా విద్యాధికారి, విశాఖపట్నం), దాడి రత్నాకర్ (చైర్మన్ దాడి ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అనకాపల్లి, విశాఖపట్నం) గౌరవ అతిధులుగా హాజరయి ఎంపికైన విద్యార్దులకు నగదు బహుమతులు అందజేశారు.

మూడు దశాబ్దాలకు పైగా అవిశ్రాంతంగా శ్రమిస్తూ ఈ బ్యాంకుని దేశీ సహకార అర్బన్ బ్యాంకుల రంగంలో ఉన్నత స్థానంలో నిలిపిన బ్యాంకు గౌరవాధ్యకులు మానం ఆంజనేయులు మార్గదర్శకత్వంలో, బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్ర రావు, సీనియర్ వైస్ చైర్మన్ గుడివాడి భాస్కర రావు, బ్యాంకు ప్రధాన కార్యనిర్వహణాధికారి పి. వి. ఎన్. మూర్తి, ఇతర బోర్డు సభ్యులు ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఒపెక్ సంక్షోభం

పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్) నుంచి వచ్చే నెల జనవరి నుంచి వైదొలుగుతున్నట్లు అరబ్ దేశం ఖతార్ ప్రకటించడంతో అరబ్బు ప్రాంతంలోని భౌగోళిక రాజకీయాలు ఏ మలుపు తిరుగుతాయోననే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇప్పటికే సౌదీ అరేబియా తదితర అమెరికా అనుకూల దేశాలు ఖతార్‌ను వెలివేశాయి. ఇప్పుడు ఖతార్ తనతోవ తాను చూసుకుంటున్నది. తమ దేశ అవసరాల దృష్ట్యా చమురు ఉత్పత్తిని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఖతార్ చెబుతున్నది. కానీ ఖతార్ ఈ కఠిన నిర్ణయం వెనుక గత కొన్నాళ్లగా ఒపెక్ దేశాలపై పెత్తనం చేస్తున్న దేశాల వైఖరే కారణం. ముఖ్యంగా అమెరికా అండతో సౌదీ అరేబియా వ్యవహరణతో మిగతా దేశాలు విసిగి వేసారిపోతున్న తీరుకు ఇది అద్దం పడుతున్నది. కొన్నాళ్లుగా సౌదీ అరేబియా, ఖతార్ మధ్య తలెత్తిన విభేదాల కారణంగానే తాను ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఖతార్ ప్రకటించటంతో ఒపెక్ దేశాలపై పెత్తనం చేస్తున్న దేశాల తీరుకు హెచ్చరిక చేసినట్లయ్యింది. 1960 ప్రాంతంలో చమురు ఎగుమతి దేశాల కూటమిగా ఏర్పడిన నాటి నుంచీ ముడి చమురు ఉత్పత్తి, ఎగుమతులపై చిన్నపాటి విభేదాలున్నా, వాటి పరిష్కారం కోసమే ఒపెక్ ఉనికిలోకి వచ్చింది. ఆధునిక ప్రపంచాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న చమురు ఉత్పత్తి దేశాల కూటమి ఏనాడూ ఇంతటి సంక్షోభానికి గురికాలేదు. యాభై ఎనిమిదేం డ్ల ఒపెక్ దేశాల కూటమి చరిత్రలో ఖతార్ తీసుకున్న నిర్ణయం ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభా వం వేస్తుందనటంలో సందేహం లేదు.

ప్రపంచ ఆర్థిక గమనంలో ఒపెక్ చాలా శక్తివంతమైన కూటమి మాత్రమే కాదు, అంతకన్నా కీలకమైనది. ప్రపంచ చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటా 15 ఒపెక్ దేశాల కూటమిదే. అం దులో కూడా సౌదీ అరేబియా అమెరికా అండ తో పెద్దన్న పాత్ర వహిస్తున్నది. ఒపెక్‌లో మూడో వంతు చమురు సౌదీ ఒక్కటే ఉత్పత్తి చేస్తున్నది. అయితే కాలక్రమంలో చమురు ఎగుమతులపై ఆధారపడిన దేశాలు తమ స్వీయ నియంత్రణ,ఒప్పందాల మేరకు నడుచుకుంటూ తమ అహార పదార్థాల అవసరాల ను తీర్చుకుంటున్నాయి. ఎప్పుడైతే చమురు ఉత్తత్తులపై కన్నేసి అమెరికా ఆధిపత్యం కోసం ప్రయత్నాలు ప్రారంభించిందో అరబ్బు దేశాలన్నీ అతలాకుతలం అయ్యాయి. పెట్రోలియం ఉత్పత్తులపై ఆధిపత్యం కోసం దేశదేశాలను చెరబట్టి, దేశాధ్యక్షులను కూల్చి అమెరికా ఆరని చిచ్చుపెట్టింది. అమెరికా గుత్త కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో ఆయిల్‌ను ఒక వస్తువుగా జూదమాడుతూ, స్పెక్యులేషన్ ద్వారా ఆయిల్ ధరలను పెంచటమే కాకుండా అన్నిదేశాల ఆర్థిక వ్యవస్థలను నియంత్రిస్తున్నయి. ఆహారం కోసం ఆయిల్ విధానంతో అరబ్బు దేశాలు అనుసరిస్తున్న ఆచరణాత్మక విధానాలకు తూట్లు పొడుస్తూ లాభాల వేటకు దేశాలను అమెరికా బలిచేస్తున్నది. అయినా అరబ్ దేశాలు ప్రపంచ దేశాల ఆకాంక్షలకు భిన్నంగా ఎప్పుడూ వ్యవహరించలేదు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలకు సానుకూలంగానే అనేక సందర్భాల్లో స్పందించాయి. గతేడాది జరిగిన ఓ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ చమురు ధరల పెరుగుదలతో అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ ఎదుర్కోబోయే సమస్యలను అరబ్ దేశాల ముందు ఉంచినప్పు డు ఆ దేశాలు సానుకూలంగానే స్పందించిన తీరు గమనార్హం.

చమురు ఉత్పత్తులు పెంచటం అనేది పెట్రోలియం దిగుమతి చేసుకునే దేశాలకు మేలు చేసేదే. అయితే దీనికి అనుగుణంగా ఆయా దేశాల పాలకులు ప్రజానుకూలంగా చమురు ఉత్పత్తుల పెరుగుదలను వినియోగించుకొని ప్రజలకు ప్రయోజనం చేకూర్చిన పరిస్థితి లేదు. మరోవైపు ఈ పరిస్థితిని తమ ఆర్థిక వనరులు పెంచుకోవటానికి అవకాశంగా మార్చుకొని ప్రజలపై భారా న్ని మోపుతూనే ఉన్న తీరు గర్హనీయం. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా గత నాలుగేండ్లలో కేంద్ర ప్రభుత్వం 11 సార్లు ఎక్సైజ్ సుంకాన్ని సవరించింది. ధరల తగ్గుదల ఫలా న్ని వినియోగదారులకు బదిలీ చేయలేదు. మరోవైపు దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల వినియో గం నానాటికీ పెరుగుతున్నది. ఆధునికాభివృద్ధి సాంతం చమురుపైనే ఆధారపడి ఉన్నదనేది జగద్విదితం. 2018 జనవరిలో దేశంలో చమురు గిరాకీ 10.3 శాతం పెరిగింది. ఏడాది క్రితం 1.53 కోట్ల టన్నులు ఉంటే, ఇప్పుడది 1.69 కోట్ల టన్నులకు చేరింది. జనజీవనం అంతా పెట్రోలి యం ఉత్పత్తుల చుట్టు తిరుగుతున్నది. ప్రస్తుత సానుకూల పరిస్థితిని భారత్ సద్వినియోగం చేసుకోవచ్చు. చైనా అదే పనిచేస్తున్నది. చవకగా లభిస్తున్న చమురును భారీ ఎత్తున దిగుమతి చేసుకొని వ్యూహాత్మకంగా నిల్వ చేసుకుంటున్నది.

# మత్స్యకార సమస్యల పరిష్కారానికి కృషి

## మత్స్యకార మంత్రి మోపిదేవికి విశాఖలో ఘనస్వాగతం



విశాఖ సిటీఃవిశాఖపట్నం జిల్లా ఇన్చార్జి మరియు పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి మోపిదేవి వెంకట రమణ రావుకు విశాఖ ఎయిర్ పోర్ట్‌లో మత్స్యకార సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన మంత్రి మోపిదేవి వెంకట రమణారావుకు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు సర్క్యూట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో చేపల వేట విరామ సమయంలో ఇచ్చే నాలుగు వేల రూపాయలను పది వేల రూపాయలకు పరిహారం ఇప్పించాలని, విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో వ్యర్థాలు వలన సముద్రపు లోతు తక్కువైపోయి బోట్లను కట్టుకోవడానికి అనువుగా లేదని, విశాఖ పోర్టు ఉన్నతాధికారులతో మాట్లాడి డ్రెడ్జింగ్ చేసి ఫిషింగ్ హార్బర్‌లో సముద్రపు లోతు పెంచవలసిందిగా హార్బర్‌లో మునిగి పోయిన బోట్లకు నష్టపరిహారం ఇప్పించవలసిందిగా తదితర అంశాలను మత్స్య శాఖ మంత్రి దృష్టికి విశాఖ మత్స్యకార నాయకులు తీసుకొని వెళ్లారు. పలు సంఘాల నాయకులు విజ్ఞప్తులను స్వీకరించిన మంత్రి మోపిదేవి మాట్లాడుతూ మత్స్యకార సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సాధన సమితి నాయకుడు, మాజీ కార్పొరేటర్ బుడ్డా నీలకంఠం, ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ (జానీ), మంత్రి మోపిదేవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాసారపు రాము, అంగ రాంప్రసాద్, దవులపల్లి కొండబాబు, అమర్నాథ్, దూడ ధనం, కొండ దొల పల్లి దాసు, వాసుపల్లి నల్ల బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ చాంపియన్‌గా శ్రీచైతన్య




అవార్డులు సాధించి చరిత్ర సృష్టించింది.

ప్రపంచ వ్యాప్తంగా ఈ కాన్ఫరెన్స్ కి హాజరైన 350 మందిలో మన దేశం నుండి 250 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో ఒక్క శ్రీచైతన్య స్కూల్ నుండే 203 మంది హాజరవ్వడం, 26 ఏళ్ళ ISDC కాన్ఫరెన్స్ చరిత్రలోనే ఒక రికార్డ్.

స్పేస్ యూనివర్స లైజేషన్ పై నిర్వహించిన డిబేట్లో 8టీమ్స్ పాల్గొనగా ఇందులో రెండు శ్రీచైతన్య స్కూల్ టీమ్స్ విన్నర్సకాగా, అన్ని రన్నరప్ స్థానాలనూ శ్రీచైతన్యచే కైవసం చేసుకోవడం మరో ప్రత్యేకత. నాసా నిర్వహించిన ఈ స్పేస్ సెటిల్ మెంట్ కాన్ఫరెన్స్ లో 36 ప్రాజెక్టులు గెలిచి విజయకేతనం ఎగురవేసింది శ్రీచైతన్య స్కూల్. ఈ కాన్ఫరెన్సుమయంలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ప్రముఖ ఆస్ట్రోనాట్స్ బ్రూస్ మెలోనిక్ మరియు క్రిస్ ఫెర్గుసన్లను కలవటం, వారితో తమ భావాలను పంచుకోవడం విశేషం. అంతే కాకుండా శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు నాసా వెహికల్ అసెంబ్లీ బిల్డింగ్ మరియు లాంచింగ్ పాడ్స్ ను సందర్శించి అడ్వాన్స్డ్ టెక్నాలజీ పరిజ్ఞానాన్నీ, ఇంజనీరింగ్ నైపుణ్యాలకు సంబందించిన సమాచారాన్ని పొందటం విశిష్టత. ఇంకా ఈ విద్యార్థులు న్యూయార్క్ వాషింగ్టన్లలోని ప్రముఖ సిటీలను, సందర్శనా స్థలాలను సందర్శించారు. వీటిలో కేపిటల్ బిల్డింగ్, వైట్ హౌస్, వరల్డ్ అబ్జర్వేటరీ, డిస్నీలాండ్, కోకో బీచ్, మేజికల్ కింగ్డమ్, కెన్నెడీ స్పేస్ సెంటర్, నయగారా ఫాల్స్ కొన్ని మాత్రమే. ఈ టూర్లో ప్రపంచంలోనే గొప్పదైన దేశం గురించి విజ్ఞానాన్ని సముపార్జించడం, ఆ దేశంలోని సామాజిక, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధి గురించి విద్యార్థులు తెలుసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డా బి.ఎస్.రావు మరియు అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ విజేతలైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

విశాఖపట్నం : అమెరికా వారి NASA-ISDC కాన్ఫరెన్స్ కు ప్రపంచ వ్యాప్తంగా హాజరైన మొత్తం 350 మందిలో భారతదేశం నుండి హాజరైన వారు 210 మంది. వారిలో 203 (58%) మంది ఒక్క శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే. ఇండియా నుండి హాజరైన 210 మందిలో 203 (97%) మంది ఒక్క శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే. వీరిలో 8మంది శ్రీచైతన్య స్కూల్, విశాఖపట్నం జోన్ నుంచి NASA-ISDC కాన్ఫరెన్స్ కు పాల్గొన్నారు.

ఒక్క శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు తప్ప ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి మరే ఇతర స్కూల్ నుండి ఏ ఒక్క విద్యార్థి ఈ కాన్ఫరెన్స్ లో ఎంపిక కాకపోవడం విశేషం. ISDC నిర్వహించిన 'స్పేస్ యూనివర్సలైజేషన్ డిబేట్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న 34 మందిలో 22 మంది ఒక్క శ్రీచైతన్య స్కూల్స్ పిల్లలే. వీరిలో 4గురు విన్నర్స్ లో ఇద్దరు, రన్నరప్ సాధించిన నలుగురు ఒక్క శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే. వరల్డ్ 1, 2అం, 3తీం ప్రైజ్లతో వరుసగా 6వ సారీ ప్రపంచ ఛాంపియన్ గా నిలిచిన శ్రీచైతన్య స్కూల్.

ప్రతిష్టాత్మకమైన అమెరికా వారి NASA-ISDC కాన్ఫరెన్స్ ను దిగ్విజయంగా ముగించింది శ్రీచైతన్య స్కూల్. వాషింగ్టన్ లో జూన్ 6 నుండి 9వ తేదీవరకు నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్ లో 203 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొని రికార్డ్ సృష్టించారు. నేషనల్ స్పేస్ సొసైటీ ఈ స్పేస్ సెటిలమెంట్ కాన్ఫరెన్స్ ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తోంది. ఈ సారీ శ్రీచైతన్య స్కూల్ 226 ప్రైజ్ విన్నింగ్ స్టూడెంట్స్తో 36 ప్రాజెక్టులకు

## సమయం (కవి సమయం)

### పరిశుభ్ర ధరిత్రి

ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి
బలవర్ధక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు
పరిశుభ్రత నెలకొన్న చోత దైవత్వం వెల్లివిరుస్తుంది
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో
కాలుష్య రహిత సమాజం సాధ్యం
పరిశుభ్రమైన ఈల్లు లక్ష్మీదేవికి ఆవాసం
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి
మన ఉనికికి ఆధారం
పవిత్ర భూమిని పరిషుద్ధం గా
తీర్చిదిద్దదమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం

కవిత రచన :
సి . ప్రతాప్

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : త్రయోదశి తె.3.21; కృత్తిక ఉ.8.41; రా.వ.12.46ల 2.23.

ఆదివారం 30-06 -2019

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిధునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.

# సిపిఎం సీనియర్ నాయకులు జగ్గయ్యమ్మ మృతి

ములగాడ: సిపిఎం పార్టీ మల్కాపురం జూన్ సీనియర్ నాయకురాలు శరగడం జగ్గయ్యమ్మ (68) శనివారం కన్నుమూసారు జీవీఎంసీ 49వ పరిధిలోగల క్రాంతినగర్ లో నివాసముంటున్నారు ఈమె గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు ఈమె మద్యపాన నిషేధం కోసం విద్యుత్ ఛార్జీలు పెంపుకు వ్యతిరేకంగా జరిగిన ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని లాఠీఛార్జ్ లో పోలీసు కేసులు ఎదుర్కొంది ప్రజలకు న్యాయం జరిగేంత వరకు పోరాడేవారు ఆమె కాకుండా తన కుటుంబ సభ్యులు సిపిఎం పార్టీలో భాగస్వామ్యం చేసింది ఐద్వా నగర కమిటీ సభ్యురాలిగా మల్కాపురం జోన్ ఉపాధ్యక్షురాలిగా క్రాంతి నగర్ కమిటీ గౌరవాధ్యక్షురాలిగా పదవులు చేపట్టి మహిళల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేసింది ఆమె మరణవార్త తెలిసి ఆ ప్రాంత ప్రజలు సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జోగినాయుడు మల్కాపురం జోన్ కార్యదర్శి ఆర్ లక్ష్మణమూర్తి జూన్ నాయకులు పైడిరాజు పీవీ భాస్కరరావు ఎన్ శ్రీనివాసరావు రామానాయుడు తాతబాబు విమల వరలక్ష్మి పాల్గొని పూలమాల వేసి నివాళు లర్పించారు రేపు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తామని పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు

# అందరం సమన్వయంతో విధులు నిర్వర్తిద్దాం

**- రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖమాత్యులు బొత్స సత్యనారాయణ**



విశాఖపట్నం :- ప్రతి ఒక్కరు సమన్వయంతో విధులు నిర్వర్తించడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖమాత్యులు బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

మర్యాదపూర్వకంగా తనను కలసిన వి.యం.ఆర్.డిఏ కమిషనర్ బసంత్‌కుమార్, జివియంసి కమిషనర్ డా.జి.సృజన, వి.యం.ఆర్.డి.ఏ సెక్రటరీ శ్రీనివాస్, జివియంసి చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, అదనపు కమిషనర్లు (జనరల్) జివివియస్ మూర్తి, సత్యనారాయణ, సిసిపి విద్యుల్లత అందరు అధికారులు పరిచయం చేసుకొని శుభాభివందనాలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అందరం సమన్వయంతో, అంకితభావంతో విధులు నిర్వర్తించడం ద్వారా గుడ్ గవర్నెన్స్‌కు దోహదపడాలని అభిలషించారు.

# జాతీయ సేవా పథకం భాగ్యలక్ష్మికి అభినందనలు



ములగాడ: ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సహాయ కమిటీలో సభ్యులుగా జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి మరియు మల్కాపురం సెంట్ ఆన్స డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులుగా ఇ పి యస్ భాగ్యలక్ష్మిని నియమించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు

సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై వాటి నివారణ పై అవగాహన కల్పిస్తూ అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం సామాజిక కార్యక్రమాల ప్రణాళికలో భాగ్యలక్ష్మి ఎంతో కీలకపాత్ర వహించారని ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి జి.నాగేశ్వరరావు అన్నారు ఈ అభినందన సభలో ఇ పి ఎస్ భాగ్యలక్ష్మికి ప్రశంసాపత్రాలను అందజేశారు ఈ సభలో రిజిస్టర్ ఆచార్య నిరంజన్ హరినాథ్ తదితరులు భాగ్యలక్ష్మికి అభినందనలు తెలియజేశారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఘనంగా ఆసరా రెండవ జాతీయ సదస్సు



విశాఖ సిటీ: అడ్వొకేట్ అసోసియేషన్ అఫ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ కన్స్యూమర్ ఎస్ కింగ్ (ఆసరా) అనే నినాదసం తో ఇప్పటికి సుమారు వొంద కేసులు ఉచితంగా వాదించింది. శనివారం విశాఖ సాయిప్రియ లో జాతీయ పాట్రోన్స్ అందరి సమక్షంలో జరిగింది. ముఖ్య అతిధులుగా విజయవాడ వినియోగ దారుల కోర్ట్ జడ్జి శ్రీ మాధవరావు, విశాఖ వినియోగదారుల ఫోరమ్ జడ్జీలు శ్రీమతి లీలావతి మరియు సూర్య భాస్కరం పాల్గొన్నారు. కార్యక్రమంలో భారరతదేశం నాకు మూలల ముంది పాట్రోన్స్, చీఫ్ ప్యాట్రన్ హబీబ్ సుల్తాన్ అ, రతన్ రాజు, కృష్ణ ప్రసాద్,ప్రతాప్ బెవర అవేర్నెస్ హెడ్ వీరుమామ ,అధిక సంఖ్యలో జాతీయ ఆసరా పెట్రోనాస్ పాల్గొన్నారు.

# వివాదాలకు దూరంగా ఉండాలి



గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారులు

గొలుగొండ : మండలంలో చీడిగుమ్మల గ్రామపంచాయతీ ఎర్రవరం గ్రామంలో గత వారం రోజుల కిందట బాల్య వివాహం జరుగుతున్న సమాచారంతో ఐసిడిఎస్ అధికారులు స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వివాహం జరగకుండా అడ్డుకున్న విషయం తెలిసినదే. ఈ నేపథ్యంలో గత వారం రోజులుగా గ్రామంలో ఒకరిపై ఒకరు దూషణలకు దిగుతు వివాదాలు చేసుకుంటున్నారని కారణంతో స్థానిక ఎస్ఐ నారాయణ రావు, ఐసిడిఎస్ సిడిపిఒ, ఎం.శ్రీకళ సూపర్‌వైజర్ ఐ.సత్యవతి గ్రామంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణ రావు మాట్లాడుతూ గత వారం రోజుల కిందట జరిగిన బాల్య వివాహం జరుగుతుందని గ్రామస్తులు ఎవరు సమాచారం అధి కారులకు అందించలేదని, దీనిపై గ్రామంలో ఒకరిపై ఒకరు దూషణలు చేసుకుంటూ వివాదాలకు పోవద్దని సముదా యించారు. పై స్థాయి అధికారులు సమాచారం మేరకు గ్రామ ములో జరుగుతున్న బాల్య వివాహాన్ని అడ్డుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో ఈ సమస్యపై ఎవరైనా ఘర్షణ వాతావరణానికి ప్రయత్నించినట్లయితే అటువంటి వారిపై కేసులు పెడతామనిహెచ్చరించారు. గ్రామంలో ఒకరితో ఒకరు స్నేహ పూర్వకంగా మెలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అంగన్వాడీ కార్యకర్త మాజీ సర్పంచ్ అప్పలరాజు పాల్గొన్నారు.

# రిటైర్‌మెంట్ జీవితం ఆనందంగా, ఆహ్లాదంగా గడపాలి

**- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి**



విశాఖపట్నం : రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లాదంగా గడపాలని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఆయన రిటైరైన 66 మంది ఉద్యోగులకు సన్మానించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు విధులను సంతృప్తి కరంగా నిర్వహించి రిటైర్ కావడం పట్ల అభినందన తెలిపారు. జివియంసిలో పనిచేసి ఆనందంగా రిటైర్ అవడం కూడా ఒక అదృ ష్టంగా పేర్కొన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా అంద జేయడం జరుగుతుందని తెలిపారు. .కార్యక్రమంలో అదనపు కమిషనర్ జి.సత్యానారాయణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, యూనియన్ అధ్యక్షులు ఆనందరావులు రిటైర్‌మెంట్ అయిన వారిని అభినందిస్తూ ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని అభిలషించారు. మేనేజర్ ముత్యాలరావు, సూపరిం టెండెంట్ నరశింగరావు, జివియంసి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత హోమియో వైద్య శిబిరం

విశాఖపట్నం : 'స్ఫూర్తి' సేవాసంస్థ అందిస్తున్న సేవలలో భాగంగా ఈనెల ఆఖరు ఆదివారం(నేడు) ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించెదరు. పెందుర్తి దగ్గరున్న 'సరిపల్లి' గ్రామంలో గల 'శ్రీ సాయి బాలాజీనగర్ లే అవుట్' గల 'స్ఫూర్తి సేవా సదన్' భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును. ప్రముఖ వైద్యులు డా.బి.వి.భాస్కర్ (బిహెచ్ఎంఎస్) కెజిహెచ్ దగ్గరున్న చందన హోమియో క్లినిక్ నుండి వచ్చి పరీక్షలను నిర్వహించెదరు. డాక్టర్ సలహా మేరకు అందరికి ఉచితంగా మందులు 'స్ఫూర్తి' సేవా సంస్థవారు ఇచ్చెదరు. కావున ఈ సదవకాశమును అందరూ ఉపయోగించుకోవలసినదిగా కార్యనిర్వాహక ధర్మకర్త నీలి జగదీష్ తెలిపారు.

## నేడు అన్ని కలెక్షన్ కౌంటర్‌లు పనిచేస్తాయి

**ఏపిఈపిడిసిఎల్ సూపరెంటెండింగ్ ఇంజనీర్ టి.వి.సూర్యప్రకాష్**

విశాఖపట్నం: విశాఖ ఆపరేషన్ సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని కలెక్షన్ కౌంటర్‌లు నేడు ఆదివారం పని చేస్తాయి అని తెలియపరచడమైనది. విద్యుత్ వినియోగదారులు తమ తమ విద్యుత్ బిల్లులను ఆదివారం కూడా మా విద్యుత్ రెవెన్యూ కార్యా లయములనందు, ఉప విద్యుత్ రెవెన్యూ కార్యాలయముల నందు, రాజీవ్ ఇపిడిసిఎల్ కౌంటర్‌లనందు, నగరంలో గల అన్ని ఈ-సేవ, మీ-సేవ కౌంటర్‌లనందు చెల్లించుకోవచ్చును. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశమును వినియోగించు కోగలరని ఏపిఈపిడిసిఎల్ సూపరెంటెండింగ్ ఇంజనీర్ టి.వి.సూర్య ప్రకాష్ తెలిపారు.

## నవ్య కవితా పితామహుడు రాయప్రోలు సుబ్బారావు : - డాక్టర్ ఆర్.శశికళ

విజయనగరం : రాయప్రోలు సుబ్బారావు నవ్య కవితా పితా మహుడు అని మహారాజా మహిళా కళాశాల తెలుగు ఉప న్యాస కులు డాక్టర్ ఆర్ శశికళ అన్నారు. రాయప్రోలు సుబ్బారావు వర్ధంతిని పురస్కరించుకుని తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శారదా విద్యాపీఠ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ రాయప్రోలు తెలుగులో భావకవిత్వానికి ఆద్యుడని ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అని వివరించిన దేశభక్తిపరాయణుడని అన్నారు. తొలుత ప్రముఖ రచయిత్రి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అబ్బూరి ఛాయాదేవి మృతికి మూడు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించారు.

# మెయిన్ రోడ్డులో వ్యాపారం



భీమునిపట్నం : స్థానిక మెయిన్ రోడ్డు కి ఇరువైపులా చిరు వ్యాపారులు సాగించడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోందని మార్కెట్ లో విక్రయాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని శివసేన ఉపాధ్యక్షులు గండి కోట రాజేష్ జోనల్ కమీషనర్ సి. హెచ్ గోవిందరావు కు వినతి పత్రం అందజేశారు.భీమిలి మెయిన్ రోడ్ లో ఉదయం నుంచి పండ్లు కూరగాయలు పువ్వులు అమ్మకాలు జరుగుతుంటాయని తెలిపారు. అంతేకాకుండా బస్ స్టాండ్ దగ్గర నుంచి గంట స్తంభం వరకు రోడ్డు కి ఇరువైపులా వ్యాపారాలు సాగిస్తున్నారని సాయంత్రం అయితే ఈరోడ్డు లో చేపల విక్రయాలు కూడా సాగిస్తున్నారని అన్నారు. ఇదే రోడ్ లో బస్‌లు, ఆటోలు ద్విచక్ర వాహనాలు వెళ్తుంటాయని వాటికి కూడా దారి ఇవ్వ కుండా ఇష్టానుసారంగా అమ్మకాలు సాగిస్తున్నారని. రోడ్డు మీద వ్యాపా రం చేసే వారికి గంట స్తంభం వద్ద షాపులు ఇచ్చినా అక్కడ వ్యాపారాలు చేయకుండా రోడ్ ల మీద చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. అలాగే రోడ్డు కి ఇరువైపులా మాంసం దుకాణాలు ఉండడం వల్ల రోడ్డు మీద కి రావాలంటే ఇబ్బంది గా వున్నాదని ఈ షాపులను కూడా మార్కెట్ లో కి తరలిస్తే బాగుంటుందని, అలాగే ఎప్పటి నుంచో ఈ రోడ్ ను విస్తరిస్తామని చెప్పి ఇంత వరకు చేయలేదని రోడ్డుని గాని విస్తరిస్తే ఈ ఇబ్బందులు ఉండ వని ఆయన ఆ వినతిపత్రంలో కోరారు.

# ఉమ్మడి రాష్ట్రాల సిస్టా వైస్ పెస్రిడెంట్‌గా గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఎం.డి.కె.ఆర్.విక్టర్ రాజు నియామకం



చోడవరం : తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని ఫెదర్స్, ఎ రాధా హొటల్‌లో ది ఇండియన్ సుగర్ కేన్ అండ్ షుగర్ టెక్నాలజీ అసోసియేషన్ వారు శనివారం నిర్వహించిన సార్వత్రిక సభలో చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఎండీ కె.ఆర్.విక్టర్ రాజును ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుంచి సిస్టా వైస్ పెస్రిడెంట్‌గా ఎన్నుకున్నట్లు ఫ్యాక్టరీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ నెల 28, 29 తేదీలలో రెండు రోజుల పాటు జరిగిన సార్వత్రిక సభకు చోడవరం షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఆర్.విక్టర్ రాజు టెక్నికల్ (ఇంజనీరింగ్) కమిటీకి ఛైర్మన్‌గా నామినేట్ చేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కమిటీ సభ్యులతో సమావేశంలో చర్చించారు. అనంతరం సిస్టావారు రెండేళ్ళకు ఒకసారి జరిపే ఎన్నికలలో భాగంగా చోడ వరం ఎం.డి, కె.ఆర్. విక్టర్ రాజును వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. చోడవరం ఫ్యాక్టరీ ఎండి.ని సిస్టా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం వలన ఫ్యాక్టరీల గురించి అనేక అంశాలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడం, వాటి అమలుకు పాటు పడే అవకాశంతో పాటు చోడవరం ఫ్యాక్టరీకి బహుళ ప్రయోజనాలు కలిగే అవకాశం ఉందని తెలిపారు.

# ఎస్పీ ఆఫీసువద్ద ఉద్రిక్తత

**ఎస్పీని సస్పెండ్ చేయండి: బిజెపి ధర్నా: జాతీయ నేతలు అరెస్ట్**



ఎస్పీ చర్యలకు నిరసనగా అరెస్టు అయిన బిజెపి నేతలు యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, బిజెపి రాష్ట్ర కోశాధికారి పాకలపాటి సన్యాసిరాజు(మురళి), శ్రీకాకుళం పార్లమెంట్ ఇన్‌ఛార్జి బవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి పావని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.అశోక్.

విజయనగరం: వివిధ డిమాండ్లుతో భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యాహక్కులపై చేసిన దర్నాతో శనివారం ఎస్పీకారాలయంలో ఉద్రిక్త చోటుచేసుకుంది. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ కళాశాలల్లో అధిక ఫీజుల వసూళ్ళు, మధ్యాన్న భోజన పథకం రద్దు పలుఅంశాలపై నిరసన తెలుపగా కళాశాల రద్దుకు పిలుపునిచ్చింది. కొందరు విద్యార్థి నాయకులను గురజాడ పబ్లిక్ స్కూల్ వద్ద అరెస్ట్ చేసి వారికి ముసుగులు కట్టి నేరస్థుల్లా ఫొటోలు పోలీసులు విడుదల చేశారు. ఆ చర్యతో బిజెపి కార్యరంగంలోకి దిగింది. శనివారం పోలీసుచర్యలకు నిరసనగా ఎస్పీ కేంపు కార్యలయం మయూరి జంక్షన్ వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపింది. సుప్రీం కోర్ట్ ఆదేశాల..నిబంధనల పరిధిని దాటి జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నత పోలీసు అధికారులను విద్యార్థి నాయకులను పెద్ద నేరస్థులుగా చిత్రీకరించేందుకే ముసుగులతో ఫొటోలు తీయించారని విమర్శించింది. ఎస్పీని, డిఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని ఏబివిపి, బిజెపి నాయకులు ఆందోళన చేశారు. దాంతో పరిస్థితి ఉధృతంగా మారింది. అరెస్‌చేసిన నాయకుల పేర్లను కూడా తెలపలేదు.

వెంటనే వారిని జిల్లాలోని ఎస్.కోట నియోజకవర్గం జామి మండలానికి తరలించారు. దాంతో బిజెపి, ఎబివిపి కార్యకర్తల్లో అసహనం పెరిగి నిరసగా నినాదాలతో ఆ ప్రాంతమంతా చుట్టుముట్టారు. ఏబివిపి నాయకులు ప్రవీణ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పాకలపాటి మురళీ , బవిరెడ్డి శివారెడ్డి, అవినాష్,ఇంకా జాతీయస్థాయి నాయకులను అరెస్ట్ చేసి తరలించడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది.



**CHANGE OF NAME**

I, NANNETI SWARNA LATHA, W/o BOTTA SURESH KUMAR, Resident of D.No.10-5-1/51, F. No. 401, M.K. Manor faquor Layout, 4th floor, ramnagar, Visakhapatnam, AP do hereby declared that changed my old name NANNETI SWARNA LATHA to new name **BOTTA SWARNA, W/O BOTTA SURESH KUMAR.** I request all to consider my name **BOTTA SWARNA, W/O BOTTA SURESH KUMAR.**

# సమస్యలు పరిష్కారంనకు అధికారులు వార్డులలో పర్యటన

భీమునిపట్నం : పర్యాటక శాఖ మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భీమిలి జోన్ పరిది లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి వార్డుల్లో పర్యటించనున్నట్లు భీమిలి జోనల్ కమిషనర్ సి.హెచ్ గోవిందరావు తెలిపారు. జూలై 2వ తేదిన న 1,2,5 వార్డులలో, 3వతేదిన న 3,4,6 వార్డులు 4న 7,8,9 వార్డులు, 5న 10,11,12, 6న 13,14,15 వార్డులు, 9న 16,17,18 వార్డులు,10న 19,20,21 వార్డులు,11న 22,23,24వార్డులు 12న 25,26,27,28 వార్డులలో పర్యటనలు చేయ నున్నట్లు చెప్పారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకూ ఈ పర్యటన జరగన ఎన్నట్లు తెలిపారు. ఈ పర్యటనలలో వివిధ విభాగాల్లో పని చేసే అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఆయా వార్డులలో... సమస్య లను ప్రజలు అందరూ వచ్చి సమస్యలని చెప్పాలని తెలిపారు.

# PUBLIC NOTICE

My client P. Prasad Rao has purchased house bearing D.No.22-188, land admeasuring 176 Sq.Yds on Plot No.7, covered by Survey No. 173/1 vide Registered Sale Deed bearing document No.6535 of 2007 dated 07-09-2007. The General public is hereby informed that link document Registered Sale Deed bearing Document No.4153 of 1988 dated 10-06-1988 in favour of Ch. Maharatnam pertaining to the said property is lost. In case any person(s) or institution finds the above said document or have claim or interest on the said property, they may contact the undersigned within 7 days from the date of this notice.

**P.PAPA RAO, Advocate**
**D.No.51-14-27/2, Kranthi Nagar, Seethammadhara, Visakhapatnam.**
**Cell:9493939340, 9866330337.**

**IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT CHEEPURUPALLI**
**I.A.No. 17/2019 IN O.S.No.96/2013**

**Between :**
**Sheik Athahar Ali (Died) & Others ...Petitioners/Proposed Plaintiffs**
**And**
**S.K.Ahamad (Died) & Others ...Respondents/Defendants**
**To**
**Feroz Khan, S/o.Rafiulla Khan, Muslim, aged about 40 years, R/at. Door No.7-10, Teacher's Colony, Garividi Village & Mandal, Vizianagaram Dist.**

**NOTICE**

Please take notice that the above named Petitioners/ Proposed Plaintiffs filed an application Under Order 22 Rule 3(1) Read with order VI Rule 17& Section 151 of CPC. That the above I.A. the Honourable Court issue summons, but you have want only escaped from the service of the same.

That the above I.A.No.17/2019 in O.S.No.96/2013 is posted for hearing at **10-30 A.M. on 15/07/2019** before the above said Honorable Court and if you want to contest the matter you may do so either in person or by a duly instructed pleaser and if you fail to show cause matter will be decided in your absence and exparte.

**(By order of the court)**

**Dr.Majji Suri Babu,** LL.M.,Phd,
**Advocate,**
**Main Road, Garividi, Vizianagaram Dist.**
**Cell No: 94401 92112**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM.**
**EP 13/2018 in OS 174/2001**

**Between:**
**Kanakala Suri Babu ...Dhr/Plaintiff**
**And:**
**Chippada Sombabu & 2 others ...Jdr/Defendants**

**NOTICE**

**To,**
**Jdr 1 :Chippada Sombabu, S/o.Late Padmanabham, House No.87, HB Colony, Simhadripuram, Visakhapatnam.**

Please take notice that the above named Dhr/Plaintiff has instituted the above case against you and the same stands posted to **17-07-2019** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**DVSSAN RAMALINGA RAJU**
**Advocate**
**Visakhapatnam.**
**Phone:2799203**

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**G.O.P. No: 21/19**
**(In the matter of Minor Muty Venkata Sanathan Srikar, Hindu, Aged 14 years)**

**Between:**
**Mutya (Kannepalle) Venkata Ramani Alivelu Manga Devi ...Petitioner**
**And:**
**NIL ...Respondent**

**NOTICE**

Please take notice that the above named petitioner filed the above petition for Declaration that the petitioner is legal guardian of minor son i.e. **MUTY VENKATA SANATHAN SRIKAR and also for permission for** selling properties on behalf of the minor child for the welfare of the minor child; above matter stands posted to **dt:22-07-2019.** if anybody having objection or rights in the above matter appear in person or through advocate before the Hon'ble XII Add. District Judge on the said date at **10.30 A.M** failing which the matter will be heard and determined in your absence exparte.

By the order of the Hon'ble Court

**G.N.Murthy** B.A,B.L
**Advocate**
**SF-1, Vinay Residency, Police Qtr.Road, Visalakshi Nagar, Visakhapatnam-530 043**
**Phone: 98484 04085**



సర్క్యూట్ హౌసులో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ను కలసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు

# పిల్లలకు ఆటపాటలతో విజ్ఞానం నేర్పాలి



డాబాగార్డెన్స్: విజ్ఞానం అన్నది కేవలం పుస్తకాల తోటే కాకుండా ఆటపాటలతో సరదాగా పిల్లలకు ఇష్టమైన రీతిలో నేర్పితే వారికి తగిన విధంగా గుర్తుంటుందని ప్రథమ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్. లక్ష్మి కొండమ్మ పేర్కొన్నారు. శనివారం ప్రథమ హాస్పిటల్ లో బాలబాలికలకు ప్రత్యేక ఆటవిడుపు శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి కొండమ్మ మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్ల పిల్లలకు, హాస్పిటల్లో అడ్మిట్ అయిన రోగుల పిల్లలకు ఈ శాఖ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న స్కిల్స్ ను వెలికి తీయడానికి ఈ వినూత్న ప్రయత్నం ఎంతగానో దోహదపడు తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్. మోనిషా, డాక్టర్. స్రవంతి, డాక్టర్. సత్యమ్మ, డాక్టర్. జోత్స్న, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని చిన్న పిల్లలలో కలిగే రుగ్మతలను ఆట పాటలతో కూడిన విధానంతో తగ్గించవచ్చునని తెలిపారు.



భీమునిపట్నం స్థానిక ఆర్ సి ఎం చర్చ్ యొక్క యేసుక్రీస్తు దివ్య హృదయ పండుగను ఘనంగా జరుపు కున్నారు. ఇది లక్ష్మీవారం నుండి శనివారం వరకూ సాయంత్రం 6 గంటలకు ప్రార్థనలు జరుపు తారు . దీనిని పురస్కరించుకొని శనివారం సాయంత్రం 4:30 గంటలకు యేసు క్రీస్తు దివ్య హృదయ తేరును భీమిలి నగర వీధులలో ప్రదర్శనగా తీసుకొని చర్చ్ ఫాదర్ రెవరెండ్ ప్రతాప్ , సిస్టర్ గ్రేస్, సిస్టర్ దీప మరియు చర్చి సభ్యులు పాల్గొన్నారు.

### సత్యదేవునికి ఘనంగా ప్రాకారసేవ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం స్వామివారి ప్రాకారసేవ అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 8 గం.లకు స్వామి,అమ్మవార్లను పల్లకిలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు.

## 45వ వార్డులో ఘనంగా మలేరియా మాసోత్సవాలు



ములగాడ: జీవీఎంసీ 45వ వార్డులో ప్రధాన రహదారి వద్ద నుండి పలు వీధుల్లో మలేరియా నివారణ అవగాహన ర్యాలీని శనివారం అధికారులు మరియు సిబ్బందితో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా మలేరియా అధికారులు మాట్లాడుతూ స్థానిక ప్రజలందరూ మలేరియా వ్యాధిపై పూర్తి అవగాహన తెలుసుకోవాలని వీటి నివారణకు ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఈ ప్రాంత వాసులు తమ తమ పరిసర ప్రాంతాలు సుభ్రత పాటించాలని కొబ్బరి బొండాలు ప్లాస్టిక్ సంచులు నిల్వ ఉంచరాదని తడి పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి యధావిధిగా ఇవ్వాలని ముఖ్యంగా చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి జ్వరం వచ్చినవెంటనే దగ్గర ఉన్న వైద్యులను సంప్రదించాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో 45 వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మలేరియా సూపర్ వైజర్ నూనెల శ్రీనివాస్ యాదవ్ పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు

# క్యాన్సర్ నిర్ధారణపై ఉచిత వైద్య సేవా శిబిరం

రావులపాలెం : ఆర్యవైశ్య సంఘ భవనం నందు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మన్యం భాస్కరరావు తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనం నందు శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం సౌజన్యంతో రాజమహేంద్రవరం జి.ఎస్.ఎల్. క్యాన్సర్ ట్రస్ట్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఈ నెల 2 మంగళవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, ఈ వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అత్యంత ఖరీదైన సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడిన భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా క్యాన్సర్ నిర్ధారణ మొబైల్ మెడికల్ వేన్‌తో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారని, ఈ సేవా శిబిరంలో ఆడవారికి గర్భాశయ పరీక్షలు (పేప్ స్మెర్ టెస్ట్), రొమ్ము పరీక్షలు (మమ్మోగ్రఫీ టెస్ట్) స్త్రీ, పురుషులకు ఉదర పరీక్షలు (ఎబ్డామిన్ స్కానింగ్), ఊపిరితిత్తులకు ఎక్స్‌రే పరీక్షలు ఉచితముగా చేయుదురని, 40 సం॥ పైబడిన వారు, శరీరంలో కంతులు, గడ్డలు, పుండ్లు దీర్ఘకాలిక అల్సర్లతో బాధపడుతున్నవారు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

వైద్య చికిత్సకు వచ్చేవారు తమ వద్ద ఉన్న పాత మెడికల్ రిపోర్టులు, ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్సు కాపీలు తీసుకురావాలని ఆయన తెలిపారు.

# యుటిఎఫ్ డైరీ, సిసిఇ రిజిష్టరు ఆవిష్కరణ



రావులపాలెం : స్థానిక సిఆర్‌సి ఓల్డేజ్ హోమ్‌లో యుటిఎఫ్ సిసిఇ రిజిష్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాత నందం వీర వెంకట సత్యనారాయణ చేతులమీదుగా రిజిష్టరును, శ్రీ లక్ష్మి డెంటల్ ఆసుపత్రి డాక్టరు దూనబోయిన కిరణ్ కుమార్‌ల చేతులమీదుగా యుటిఎఫ్ డైరీని ఆవిష్కరించారు. అనంతరం మండలంలో టీచర్లకు యుటిఎఫ్ టీచర్ల డైరీని, సిసిఇ రిజిష్టరును అందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె. అర్జునరావు, వైవిఎస్ఎన్ బాలాజి, బి శ్రీనివాసరావు, జి. శివరామ ప్రసాద్, కె. లక్ష్మిపతిరావు, కప్పల నాగేశ్వరరావు, బి. సర్వారాయుడు, డి. శ్రీనివాసరావు, పివివి సుబ్బరాజు, కె. గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్డీఐ లో రిటైల్ సెంటర్ ఆఫ్ ఎక్సలన్స్ ను ప్రారంభించిన ఎంపీ ఎంవీవీ



విశాఖపట్నం : హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో దేశంలోనే ప్రప్రథమంగా రిటైల్ రంగంలో అతిపెద్ద సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ శనివారం నాడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శత శాతం అచ్చు గుద్దినట్టుగా ఒక మాల్ లా వస్త్ర శ్రేణి, సౌందర్య సాధనాలు, పాదరక్షలు, ఎలక్ట్రానిక్స్, నగలు, పచారీ విభాగాలతో, అన్ని అత్యాధునిక సౌకర్యాలతో ప్రయోగశాలలు, తరగతి గదులు సందర్శించి, అక్కడి విద్యార్థులతో మాట్లాడి, ఉపాధి రంగంలో వారి అభిరుచులను అడిగి తెలుసు కున్నారు. రిటైల్ రంగంలో అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, తగిన నైపుణ్యాభివృద్ధి చేసుకుంటే అసోషియేట్ గా చేరిన వ్యక్తి అధిపతిగా ఎదిగేంతగా ఎన్నో ఉదాహరణలు కనిపిస్తున్నాయని, ప్రతిఒక్కరు ఎస్డీఐ అందిస్తున్న ఉచిత శిక్షణ, భోజన వసతి సౌకర్యాలను వినియోగించుకుని ఉన్నతంగా ఎదగాలని అభిలషించారు. ఈ కార్యక్రమలో రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు చెందిన ముంబై, హైదరాబాద్ ప్రతినిధులు నికా గుప్తా, చద్దా లతో సంస్థ సీ.ఈ.ఓ కే.నగేష్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నారు. రిటైల్ రంగంలో ఎస్డీఐ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ఏడాదికి 5000 మందికి ఉపాధి కలిగి ఉన్న 8 కంపెనీలైన బిగ్ బజార్, రిలయన్స్ డిజిటల్, అపోలో ఫార్మసీ, మెడ్ ప్లస్, సెల్ పాయింట్, లాండ్ మార్క్, ప్యారడైజ్ ఫుడ్ కోర్ట్, మెబాజ్ అప్పెరల్ కంపెనీలతో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఏడాదికి 1000 మందికి ఉపాధి కల్పించడం తమ లక్ష్యమని నగేష్ తెలియజేశారు. కార్యక్రమం లో సీనియర్ మేనేజర్లు మహేష్, శ్రీనివాస్, కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు 500 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో తీసిన కొన్ని ఫోటోలను జతపరచు చున్నాము.

### ఘనంగా నిర్మలా కుమారి పదవీ విరమణ సన్మాణ మహోత్సవం

అన్నవరం....తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రదానోపాద్యాయురాలు శ్రీమతి నిర్మలా కుమారి పదవీ విరమణ కార్యక్రమం స్థానిక ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ చేతులు మీదుగా ఘనంగా జరిగింది.ఈ సన్మాణ కార్యక్రమానికి డిప్యూటీ ఈవో జయలక్ష్మి,ఎమ్ఈవో ఎస్.వెంకటరమణ హాజరైనారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రదానోపాద్యాయులు,ఉపాద్యాయులు,వైయస్ఆర్ సీపీ కాకినాడ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శెట్టిబత్తుల.కుమార్ రాజా,స్థానిక వైసీపీ నాయకులు కొండపల్లి. అప్పారావు, బీఎస్వీ ప్రసాద్, బత్తుల.రవికుమార్,ధారా.వెంకటరమణ మరియు రవి మాష్టారు,శర్మ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు సంవర్ధన, మత్స్య శాఖ మరియు విశాఖపట్నం జిల్లా ఇంఛార్జ్ మంత్రి వర్యులు మోపిదేవి వెంకటరమణని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు



విశాఖ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మోపిదేవి వెంకటరమణని, దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌ను విశాఖ ఎయిర్పోర్ట్ లో నగర వైసీపీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. అనంతరం సర్క్యూట్ హౌస్ లో మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణని కలిసారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ (తేజ) కి

# పలువురి అభినందనలు



అచ్యుతాపురం : జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) చైర్మన్ గా సుకుమార్ వర్మ(తేజ) ని ప్రభుత్వం నియమించడంతో పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అచ్యుతాపురం మండలం నుండి వైసిపి నాయకులు ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు .సుకుమార్ వర్మ ను కలిసి న వారిలో వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు ,మారిశెట్టి సూర్యనారాయణ , కొరుపోలు చిన్నరావు ,దేశంశెట్టి శంకరరావు , పిన్నంరాజు వాసు , వడిశల శ్రీనివాసరావు , పోలవరపు పారునాయుడు, గంగిరెడ్డి రాము , గంగిరి రవి తదితరులు ఉన్నా రు .

# చైతన్య విద్యార్థి నాసాకు ఎంపిక కావడంపై హర్షం

### ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం : నాసాకు శ్రీ చైతన్య విద్యార్థి ఎంపిక కావడం అభినందనీయమని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక శ్రీ చైతన్య పాఠశాల నందు ప్రిన్సిపాల్ వి. లక్ష్మినారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల నుంచి నాసా శాస్త్రవేత్తలు గుర్తించదగిన నమూనా రూపొందించి లుసినా టీమ్ ఆధ్వర్యంలో అమెరికాలో జరిగిన ఇంటర్నేషనల్ స్పేస్ డవలప్‌మెంటు సమావేశానికి హాజరైన షేక్ అహ్మద్ వలీ అఫ్రిదీ భవిష్యత్ శాస్త్రవేత్త అని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కొనియాడారు. అనంతరం షేక్ అహ్మద్ వలీ అఫ్రిదీని సన్మానించారు. తన నియోజక వర్గం తరపున శ్రీ చైతన్య విద్యార్థి నాసాకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. భూగ్రహంతోపాటు ఇతర గ్రహాలు ఏవైనా జీవనానికి అనుకూలంగా ఉన్నాయా అనే విషయాన్ని పరిశోదించడానికి నాసా ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తం గా విద్యార్థి మేధావుల నుంచి కొన్ని నమూనాలను ప్రతి సంవత్సరం సేకరిస్తూ ఉంటోందని అదే విధంగా ఈ సంవత్సరం తమ స్కూలు విద్యార్థి నాసాకు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ వి. లక్ష్మినారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టిజి అప్పారెడ్డి, డీన్ కేశవరావు, డివిఆర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1న అరకులోయ లో రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సమావేశం





అన్నవరం..... తూ.గో.జిల్లా రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జూలై 1వ తేదీ డాక్టర్స్ డే సందర్భంగా అరకులోయలో ఉషోదయ రిసార్ట్స నందు నందు జరుగును.

కావున రాష్ట్రంలో ఫెడరేషన్ నందు ఉన్న అనుభంద సంఘాల నాయకులు అందరూ విచ్చేసి డాక్టర్స్ డే కార్యక్రమమును జయప్రదం చేయవసినదిగా రాష్ట్ర ఫెడరల్ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు,రాష్ట్ర ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కరెళ్ళ.గణపతిరావు,రాష్ట్ర ఫెడరేషన్ కోశాధికారి సత్తారు.రాజశేఖర్ కోరారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరెళ్ళ.గణపతిరావు మాట్లాడుతూ జూలై 1వ తేదీ డాక్టర్స్ డే కార్యక్రమం అనంతరం రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక వైద్యులకు కీ.శే.వైయస్. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన జీవో నెం.429 పునరుద్ధరణ గురించి ప్రస్తుత సీఎం వైయస్.జగన్మోహన్ రెడ్డి గార్కి తెలియజేయడంపై చర్చ తదితర అంశాలపై చర్చా వేదికపై చర్చించడం జరుగుతుందన్నారు.

## నెల రోజుల్లోనే పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన

# సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



పాలనలో తనదైన ముద్ర

స్వచ్ఛ పాలన దిశగా ఆంధ్రప్రదేశ్

సామాజిక న్యాయానికి పెద్దపీట..అవినీతిపై యుద్ధం

సంక్షేమ రాజ్యం, గ్రామ స్వరాజ్యం సాకారానికి వేగంగా అడుగులు

వైఎస్ జగన్ తొలి నెల రోజుల పాలనపై సర్వత్రా హర్షం



అన్నం ఉడికిందో లేదో తెలుసుకోవాలంటే ఒక్క మెతుకు పట్టి చూస్తే చాలు. అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలన ఎంత ప్రజారంజకంగా ఉండనుందో తొలి నెల రోజుల్లోనూ చూపించారు. ఐదేళ్ల పాటు అంధకారం అలుముకున్న రాష్ట్రంలో ప్రగతి వెలుగులు ప్రసరింపజేస్తూ నవశకానికి తెరతీశారు. మేనిఫెస్టోయే పవిత్ర గ్రంథంగా పాలనకు శ్రీకారం చుట్టారు. అవ్వాతాతలు ఆశీర్వదించాలని కోరుతూ పింఛన్లను పెంచుతూ తొలి సంతకంలోనే సంక్షేమ రాజ్యానికి తెరతీశారు. గ్రామ సచివాలయాల ఏర్పాటు నిర్ణయంతో గ్రామ స్వరాజ్యానికి నాంది పలికారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం పదవులు కేటాయిస్తూ రాష్ట్రంలో సామాజిక విప్లవం తీసుకొచ్చారు. పార్టీ ఫిరాయింపులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోనని అసెంబ్లీ సాక్షిగా చెబుతూ రాజ్యాంగ విలువల పరిరక్షణకు నిబద్ధుడయ్యారు. అవినీతిపై ఉక్కుపాదం మోపుతూ వ్యవస్థల ప్రక్షాళనకు నడుం బిగించారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతను ప్రజావేదిక నుంచే ప్రారంభించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంతోపాటు కృష్ణా నది కరకట్ట మీద అక్రమ నిర్మాణాల తొలగింపునకు సంసిద్ధమయ్యారు. రాయలసీమతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి జలాలను శ్రీశైలం ప్రాజెక్టుకు మళ్లించే బృహత్తర పథకానికి రూపకల్పన చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన తొలి నెలరోజుల పాలనలో తనదైన ముద్రవేశారు. జగన్ నెల రోజుల పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

### మేనిఫెస్టోనే దిక్సూచిగా పాలన

ఎన్నికల మేనిఫెస్టో తనకు బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటిదని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. పార్టీ శాసనసభాపక్ష సమావేశం, తొలి మంత్రివర్గ సమావేశం, జిల్లా కలెక్టర్ల సమావేశంలోనూ అదే విషయాన్ని పునరుద్ఘాటించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన నవరత్నాల పథకాల్లోని అంశాలను ఫొటో ఫ్రేములు కట్టించి మరీ తన కార్యాలయంలో గోడలకు అలంకరించారు. మంత్రులూ అదే విధంగా చేయాలని ఆదేశించారు. ప్రతి కలెక్టర్, ప్రభుత్వ ఉన్నతాధికారుల వద్ద మేనిఫెస్టో కాపీలు ఉండాలని స్పష్టం చేశారు. మేనిఫెస్టో అమలుకు కట్టుబడ్డారు.

### సామాజిక విప్లవం

రాజకీయ, పాలనా వ్యవస్థలో సీఎం జగన్ సామాజిక విప్లవం తీసుకొచ్చారు. తమ ప్రభుత్వంలో అన్ని పదవుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం ఇస్తామన్నారు. మంత్రివర్గంలో 50 శాతం పదవులు ఆయా వర్గాలకు కేటాయించి తాను చేతల మనిషినని నిరూపించుకున్నారు. ఐదు ఉప ముఖ్యమంత్రి పదవుల్లో నాలుగు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించారు. ఆ వర్గాలకు కీలకమైన మంత్రి పదవులు ఇచ్చారు. దళిత మహిళను హోంమంత్రిగా నియమించారు. బీసీ వర్గానికి చెందిన తమ్మినేని సీతారాంను అసెంబ్లీ స్పీకర్‌ను చేశారు.

### రాజ్యాంగ విలువల పట్ల నిబద్ధత

రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తానని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి అందరి మన్ననలు పొందారు. టీడీపీ నుంచి ఆరేడుగురు ఎమ్మెల్యేలను లాగేసి, చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా దక్కకుండా చేద్దామని తనకు కొందరు సూచించినా ససేమిరా అన్నారు. చంద్రబాబు చేసినట్లు తాను రాజ్యాంగాన్ని అపహాస్యం చేయనని అసెంబ్లీలోనే ప్రకటించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం ఉండాలన్నదే తన విధానమన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించనని తేల్చిచెప్పారు. పార్టీ మారిన వారిని అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్ తమ్మినేని సీతారాంను కోరారు. అసెంబ్లీలో ప్రతిపక్షానికి కూడా మాట్లాడేందుకు తగినంత సమయం ఇవ్వాలని జగన్ విన్నవించడం గమనార్హం. ప్రజాస్వామ్య విధానాన్ని గౌరవిస్తూ సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యేలు, ఎంపీలను భాగస్వాములను చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. తన మంత్రివర్గంలో మంత్రులు డమ్మీలు కారని, వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యం ఉంటాయని చెప్పారు.

### అవినీతి అంతానికి పంతం

అవినీతి రహిత పాలన అందించేందుకు వైఎస్ జగన్ కార్యాచరణకు ఉపక్రమించారు. అదే విషయాన్ని ఇటు మంత్రివర్గ సహచరులకు, అటు అధికార యంత్రాంగానికి తేల్చిచెప్పారు. మంత్రులపై అవినీతి ఆరోపణలు వస్తే విచారిస్తానని... రుజువైతే పదవుల నుంచి తక్షణమే తొలగిస్తానని తొలి మంత్రివర్గ సమావేశంలోనే స్పష్టం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్‌ల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడొద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని పటిష్ట పరచాలని సూచించారు.

### ఉరకలెత్తిస్తున్న సీఎం

ప్రజలకు నీతివంతమైన పాలన అందించేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉరకలెత్తిస్తున్నారు. సత్వరం, సరైన నిర్ణయాలు తీసుకుంటూ అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నారు. తన మంత్రివర్గ తొలి సమావేశంలోనే 50 కీలక నిర్ణయాలు తీసుకోవడం పాలనలో ఆయన వేగానికి నిదర్శనం. మంత్రివర్గ ఏర్పాటుకు ముందే అధికార యంత్రాంగాన్ని ప్రక్షాళన చేశారు. తన జట్టును ఏర్పాటు చేసుకున్నారు. నిత్యం వివిధ అంశాలపై సమీక్షలు జరుపుతూ పరిపాలనను గాడిలో పెడుతున్నారు.

### నెల రోజుల పాలనలో వైఎస్ జగన్ కీలక నిర్ణయాలు

#### రైతన్నలకు వెన్నుదన్నుగా..

- రబీ సీజన్ నుంచే వైఎస్సార్ రైతు భరోసా పథకం అమలు
- పెట్టుబడి సాయం కింద ప్రతి రైతు కుటుంబానికి రూ.12,500.. అందుకోసం రూ.13,125 కోట్లు వెచ్చించేందుకు ప్రభుత్వం సన్నద్ధం.
- రైతుల పంటల బీమా ప్రీమియం ప్రభుత్వ ఖజానా నుంచే పూర్తిగా చెల్లింపు
- పంటలకు కనీస మద్దతు ధర అందించేందుకు రూ.3 వేల కోట్లతో మార్కెట్ స్థిరీకరణ నిధి
- కౌలు రైతులకు గుర్తింపు కార్డులు
- వ్యవసాయ రంగ స్థితిగతులపై అధ్యయనం చేసి రైతులకు దిశానిర్దేశం చేసేందుకు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు

#### మనసున్న నేతగా తొలి సంతకం

- మనసున్న పాలకుడినని సీఎం వైఎస్ జగన్ తొలి సంతకంతోనే నిరూపించుకున్నారు
- సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పింఛన్ల పెంపుపై తొలి సంతకం చేశారు
- పింఛన్లను దశల వారీగా రూ.3 వేలకు పెంచుకుంటూ పోతామన్న ఎన్నికల హామీని అమలు చేస్తూ తొలి దశలో పింఛన్‌ను రూ.2,250కు పెంపు
- వృద్ధాప్య పింఛన్ల అర్హత వయసును 65 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు తగ్గింపు
- దాంతో కొత్తగా 5.50 లక్షల మందికి పింఛన్లు అందే అవకాశం
- డయాలసిస్ చేయించుకుంటున్న మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు పింఛన్ నెలకు రూ.3,500 నుంచి ఏకంగా రూ.10 వేలకు పెంపు
- ఆశావర్కర్ల జీతాలు రూ.3 వేల నుంచి రూ.10 వేలకు పెంపు.. రాష్ట్రంలో 42 వేల మందికి లబ్ధి
- అంగన్‌వాడీ కార్యకర్తల జీతాలు రూ.11,500కు పెంపు.. రాష్ట్రంలో 55 వేల మందికి ప్రయోజనం
- పారిశుధ్య కార్మికుల జీతాలు ఏకంగా రూ.18 వేలకు పెంపు
- హోంగార్డులు, డ్వాక్రా యానిమేటర్లు, రిసోర్స్‌పర్సన్ల జీతాలు సైతం పెంపు

#### ఇక గ్రామ స్వరాజ్యం

- ఆగస్టు 15 నాటికి గ్రామాల్లో ప్రతి 50 ఇళ్లకు ఓ గ్రామ వలంటీర్
- దాంతో 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- అక్టోబర్ 2 (గాంధీ జయంతి) నుంచి గ్రామ సచివాలయాల ఏర్పాటు
- ప్రతి గ్రామ పంచాయతీలో పది మంది ఉద్యోగుల నియామకం
- మొత్తం మీద రాష్ట్రంలో 13,060 గ్రామాల్లో 5.60 లక్షల మందికి ఉద్యోగాలు

#### జనవరి 26 నుంచి అమ్మఒడి

- ఉద్యోగులకు 27 శాతం ఐఆర్
- అమ్మ ఒడి పథకం వచ్చే ఏడాది జనవరి 26 నుంచి అమలు
- తమ పిల్లలను ఏ పాఠశాలలో చదివించినా పేద తల్లులకు ఏడాదికి రూ.15 వేలు
- మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినప్పటికీ ఇంటర్మీడియట్ విద్యకు కూడా అమ్మ ఒడి పథకం వర్తింపు
- అక్టోబరు 1 నాటికి మద్యం బెల్టు దుకాణాలు పూర్తిగా తొలగింపు
- వచ్చే ఉగాది నాటికి రాష్ట్రంలో అందరికీ ఇంటి స్థలాల పంపిణీ
- ఐదేళ్లలో 25 లక్షల ఇళ్ల నిర్మాణానికి కార్యాచరణ
- వ్యవసాయానికి పగటిపూట 9 గంటల విద్యుత్తు సరఫరాకు చర్యలు

### అపర భగీరథుడిలా...

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన జలయజ్ఞం స్ఫూర్తితో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారు. పోలవరం ప్రాజెకును సందర్శించి వాస్తవ పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు. నీటిపారుదల రంగంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టుతోపాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణానికి స్పష్టమైన కార్యాచరణను రూపొందించారు. కాగా, రాయలసీమ జిల్లాలతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలను సస్యశ్యామలం చేసేలా వైఎస్ జగన్ గొప్ప నిర్ణయం తీసుకున్నారు. గోదావరి వరద నీటిని శ్రీశైలానికి మళ్లించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో సంయుక్తంగా కలిసి పనిచేయాలని నిర్ణయించడం పట్ల జాతీయస్థాయిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రత్యేక హోదానే లక్ష్యంగా..

రాష్ట్ర ప్రయోజనాల సాధనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వంతో సీఎం వైఎస్ జగన్ సత్సంబంధాలకు పెద్దపీట వేస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మర్నాడే ఢిల్లీకి వెళ్లి, ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రానికి ప్రత్యేక సహాయం ప్రకటించాలని అభ్యర్థించారు. విభజన చట్టంలోని హామీ మేరకు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన నీతి ఆయోగ్ సమావేశంలోనూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని గట్టిగా వాదించారు. ఓవైపు హోదా కోసం పోరాడుతూనే, మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల సాధనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

### విభజన సమస్యల పరిష్కారానికి చొరవ

అపరిష్కృతంగా ఉన్న విభజన చట్టం సమస్యల పరిష్కారానికి సీఎం వైఎస్ జగన్ చొరవ చూపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ దిశగా చర్చలను వేగవంతం చేశారు. నెల రోజుల్లోనే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఐదుసార్లు కలిసి చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### టీడీపీ దోపిడీపై విచారణ

ప్రాజెక్టుల కాంట్రాక్టులను పారదర్శకంగా కేటాయించేందుకు జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన ప్రాజెక్టుల టెండర్లలో చోటుచేసుకున్న అవినీతి నిగ్గు తేల్చేందుకు రివర్స్ టెండరింగ్ విధానాన్ని అనుసరించాలని నిర్ణయించారు. టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అడ్డగోలు దోపిడీపై విచారణకు ఆదేశించారు. చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్తు కొనుగోళ్లలో కుంభకోణానికి పాల్పడి రూ.2,636 కోట్లు కొల్లగొట్టారని తేల్చారు. అందుకు బాధ్యులైన మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రి, ఇతర అధికారులపై చట్ట ప్రకారం విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

## సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చును

## విశాఖ రేంజ్ డిఐజి ఎల్. కాళిదాస్ వేంకట రంగారావు



విజయనగరం: విశాఖపట్నం రేంజ్ పరిధిలోగల శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లాల్లో నివసిస్తున్న ప్రజలసంబంధిత పోలీసు స్టేషనుల్లో పరిష్కారంకాని సమస్యలపై ఆయా జిల్లా పోలీసు అధికారులను సంప్రదించి, ఫిర్యాదు చెయ్యవచ్చునని విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి. ఎల్. కాళిదాసు వేంకట రంగారావు శనివారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి సమస్యలను పరిష్కారించాలని జిల్లా అధికారులను ఇప్పటికే ఆదేశించామన్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు మరియు బలహీన వర్గాల ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై విచారణలు చేపట్టాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించాలన్నారు. పోలీసు స్టేషనుల్లో ఫిర్యాదు చేసే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులను శ్రద్ధతో పరిశీలించాలని, వారి సమస్యలను పూర్తిగా విని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రాల్లో పరిష్కారంకాని సమస్యలు ఏమైనా ఉంటే విశాఖపట్నంలోని తన కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి, సహాయాన్ని పొందాలని తెలిపారు.

## పూడికతీత పనులను వేగవంతం చేయండి



విజయనగరం : పట్టణంలో పారిశుద్ధ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరచాలని కమిషనర్ ఎస్.ఎస్.వర్మ ప్రజా ఆరోగ్య అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. రోజువారి పర్యటనలో భాగంగా కమిషనర్ శనివారం దాసన్నపేట, ఖాదర్‌నగర్, డబుల్‌కాలనీ, పూల్‌బాగ్, కొత్తపేట ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను, సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. పూల్‌బాగ్ వద్ద సామూహిక మరుగుదొడ్డిని పరిశీలించి, మరుగుదొడ్డి చుట్టూ వున్న పిచ్చిమొక్కలను తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే పలు ప్రాంతాల్లో కాలువల్లో మురుగును తొలగించాలని సిబ్బందికి సూచించారు.ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. దోమల బెడద లేకుండా చర్యలు చేపట్టాలని, కాలువ పూడిక తీత పనులను వేగవంతం చేయాలని సూచిం చారు. పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వల నివారణతో వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నివా రించవచ్చునన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది చిత్తశుద్ధితో పని చేసినప్పుడే స్వచ్ఛ విజయనగరం సాధ్యమవుతుందన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత ప్రతీ పౌరునిది

## : జిల్లా ఎస్పీ బి. రాజకుమారి




విజయనగరం : జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండులో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో "వనం మనం" కార్యక్రమాన్ని శని వారం చేపట్టారు. ఈ కార్య క్రమానికి జిల్లా ఎస్పీ బి.రాజ కుమారి, ఐ.పి.ఎస్., ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా పోలీసుశాఖఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోను, అన్ని పోలీసు స్టేషనుల్లో "వనం మనం" కార్యక్రమంను చేపట్టామన్నారు. రాష్ట్ర డిజిపి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు అన్ని పోలీసు స్టేషను పరిధిల్లోను, పోలీసు క్వార్టర్సు, దత్తత పాఠశాలల్లోను మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని జిల్లా పోలీసుశాఖ చేపట్టిందన్నారు. పోలీసు ప్రాంగణాలను పచ్చని మొక్కలుతో ఆహ్లాదకరంగా మార్చేందుకు కృషి చేస్తున్నా మన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా నేరేడు, వేప, కాము, బాదం, సపోటా మొక్కలను నాటుతున్నామన్నారు. పర్యావరణ సమతుల్యానికి ప్రతీ ఒక్కరూ విధి మొక్కలు నాటాలన్నారు.అకాల వర్షాలు, వరదలు, వాతావరణ కాలుష్యం, విపత్తులకు ప్రధాన కారణం వాతావరణంలో సమతుల్యం లేకపోవడమేనన్నారు. వాతావరణంలో సమతుల్యానికి ఏర్పరిచేందుకు ప్రతీ పౌరుడు విధిగా మొక్కలు నాటి,వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని జిల్లా ఎస్పీ బి. రాజకుమారి, కలెక్టరు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఒఎస్‌డి జె. రామ్మోహనరావు, విజయనగరం డిఎస్పీ డి. సూర్య శ్రావణ్ కుమార్, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీలు బి. మోహనరావు, సిహెచ్. పాపారావు, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, డిసిఆర్‌బి సిఐ వి.వెంకటప్పారావు, విజయనగరం 1వ పట్టణ సిఐ ఎర్రంనాయుడు, ఆర్‌ఐలు శ్రీహరిరావు,గురునాధరావు, రామకృష్ణ, రమేష్, శంకరరావు ఇతర పోలీసు అధికారులు, డిసిఆర్‌బి, ఎస్‌బి, పాల్గొని మొక్కలను నాటారు.

## చిత్రభాను

### మాల్దీవ్స్‌లో ఆటపాట



రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. పూరి జగన్నాథ్ దర్శకుడు. నిధి అగర్వాల్, నభా నటేష్ కథానాయికలు. టాకీపార్ట్ పూర్తయింది. ప్రస్తుతం ఈ సినిమాలోని ఓ రొమాంటిక్ గీతాన్ని రామ్, నిధి అగర్వాల్‌పై మాల్దీవుల్లో చిత్రీకరిస్తున్నారు. భాస్కరభట్ల రచన చేసిన ఈ గీతాన్ని అక్కడి సుందరమైన లొకేషన్లలో తెరకెక్కిస్తున్నారు. మణిశర్మ స్వరకర్త. 'ఇటీవల విడుదలైన చిత్ర టీజర్‌కు మంచి స్పందన లభిస్తున్నది. ఈ సినిమాలో రామ్ పాత్ర చిత్రణ కొత్త పంథాలో ఉంటుంది. సిసలైన హైదరాబాదీ యువకుడు శంకర్‌గా ఆయన పాత్ర పవర్‌ఫుల్‌గా సాగుతుంది. వాణిజ్య అంశాలు, వినోదం కలబోసిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. జూలై 12న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని చిత్ర బృందం పేర్కొంది. పునీత్ ఇస్సార్, సత్యదేవ్, ఆశీష్‌విద్యార్థి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: రాజ్‌తోట, సంగీతం: మణిశర్మ, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మి, దర్శకత్వం: పూరి జగన్నాథ్.

# మహిళా సంక్షేమం, సాధికారత ప్రభుత్వ లక్ష్యం

- 5వ వార్డు వాంబే కాలనీలో పర్యటన
- కాలనీ సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరించండి
- జనవరి 26 నాటికి అమ్మఒడి తల్లుల ఖాతాలో జమ
- ప్రతి మహిళా ఆర్థికంగా శక్తివంతం కావాలి
- స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు
- విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యత
- రూ.20 లక్షలతో మహిళా సంఘాలకు కమ్యూనిటీ హాలు
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



మధురవాడ: మహిళా సంక్షేమం, సాధికారత ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సంక్షేమ శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒకటవ జోన్ 5వ వార్డు వాంబే కాలనీలో పొదుపు సంఘాల సమావేశానికి శనివారం ఆయన ఆధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ సమస్యను ఆరు నెలల్లో పరిష్కరించి ఆదర్శకాలనీగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. జనవరి 26వ తేది నాటికి పిల్లలను పాఠశాలకు పంపించే తల్లులకు పదిహేను వేల రూపాయలను తల్లుల ఖాతాకు వేస్తామని పేర్కొన్నారు. ప్రతి మహిళా ఆర్థికశక్తిగా ఎదిగి వారి కాళ్ళపై వారు నిలబడేలా సాధికారత సాధించాలని అభిలషించారు. మహిళాలు, యువత స్కిల్స్ పెంపొందించుకోడానికి వార్డులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో విద్య-వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు కమ్యూనిటీ హాలు లేదని తెలుపగా యం.పి యం.వి.వి సత్యనరాయణ నిధులు రూ.పది లక్షలు అసెంబ్లీ నియోజక వర్గం నిధుల నుండి రూ.పది లక్షలు మంజూరు చేశారు.

పార్లమెంటు సభ్యుడు యం.వి.వి. సత్యనరాయణ మాట్లాడుతూ మహిళలు పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. డ్రెయిన్లు, రోడ్లు, త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ డా.జి.సృజన మాట్లాడుతూ కాలనీ వాసులకు మౌళిక సదుపాయాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలు, సమస్యలు స్వయంగా చూసినందున వారి సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు సేవచేయడం ద్వారా వారి మన్ననలు పొందవచ్చునని, పార్కులను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. తొలుత మంత్రి కాలనీని సందర్శించారు.

సమావేశానికి వార్డు ఆధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు స్వాగతం పలికారు. సమావేశంలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, జోనల్ కమిషనర్ దుర్గాప్రసాద్, నాలుగు ఐదు వార్డు అధ్యక్షులు బొట్టా అప్పలరాజు, పోతన శ్రీను, కె.ప్రసాదరెడ్డి, అన్నపూర్ణ, దుర్గ, పోతిన వరం, పోతిన ఎల్లాజీ, జగదీశ్వరరావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ అభివృద్ధికి కృషి చేస్తా

**యంపీ ఎంవివి సత్యనారాయణ**



విశాఖ సిటీః విశాఖ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఆసరా ఆధ్వర్యంలో రుషికొండ సాయిప్రియ రిసార్ట్స్‌లో జరిగిన రెండో జాతీయ స్థాయి సమ్మిట్ 2019 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకూ ఎన్నో బహుళ అంతస్తుల భవనాలను తాను కట్టాను అని అన్నారు నేటి వరకూ ఒక్క కన్స్యూమర్ ఫిర్యాదు కూడా రాలేదన్నారు. విశాఖ ప్రజలు తనపై పెట్టిన బాధ్యతను నిర్వర్తిస్తానన్న ఎంపీ, ఏమైనా సమస్యలు మీ దృష్టిలోకి వస్తే నాతో పాటు ఢిల్లీకి రావొచ్చన్నారు. తదుపరి ఎంవీవీకి దుస్సాలువా కప్పి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో హబీబ్ సుల్తాన్ అలీ (ఆసరా చీఫ్ పాటర్న్ సభ్యులు) వైస్ ప్రెసిడెంట్ రతంరాజు తదితరులు పాల్గొన్నారు.

# జులై 15న సింహగిరి ప్రదక్షిణ..



సింహాచలంః వరాహలక్ష్మీనృసింహ స్వామి ప్రధాన ఉత్సవాల్లో ఒకటైన సింహగిరి ప్రదక్షిణ జులై 15, 16 తేదీల్లో నిర్వహించనున్నారు. ఏటా ఆషాడ పూర్ణమికి ముందు చతుర్దశి నాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. దాదాపు 32 కిలోమీటర్ల మేర కొండ చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేస్తారు. ఇందుకు సంబంధిం ఏర్పాట్లు పకడ్బందీ చేయనున్నట్లు సింహాచలం దేవస్థానం ఈవో రామచంద్రమోహన్ తెలిపారు. సింహగిరి ప్రదక్షిణ ఉత్సవాన్ని పురస్కరించుకుని దేవస్థానం అధికారులతో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ... గిరిప్రదక్షిణలో ఈ ఏడాది సుమారు 10 లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. అందుకు తగ్గట్టు వివిధ శాఖల సమన్వయంతో వ్యవహరించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్టు వెల్లడించారు.

జులై 15న కొండ దిగువన తొలి పావంచా వద్ద భక్తులు కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారన్నారు. సాయంత్రం స్వామివారి పుష్పరథం కొండచుట్టూ ఊరేగింపుగా తిరుగుతుందని ఆయన వివరించారు. భక్తులు వెళ్లే మార్గంలో దాదాపు 25 చోట్ల విశ్రాంతి శిబిరాలు, 12 చోట్ల అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. తాత్కాలిక మరుగుదొడ్ల సదుపాయం కల్పిస్తామని, క్యూలైన్లలో దర్శనానికి వెళ్లే వారికి అసౌకర్యం కలగకుండా ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయనున్నారు. 15 రాత్రి 10 గంటల వరకు స్వామి దర్శనానికి అనుమతిస్తారు.

ఆషాడ పౌర్ణమిని పురస్కరించుకుని జులై 16 తెల్లవారుజామున స్వామివారికి చివరి విడత చందన సమర్పణ జరుగుతుంది. అదే రోజు రాత్రి చంద్రగ్రహణం కావడంతో సాయంత్రం 4 గంటల తర్వాత ఆలయం మూసివేస్తారు. ప్రతి పౌర్ణమికి మూడు మణుగుల చొప్పున నాలుగు పున్నములకు మొత్తం 12 మణుగుల చందనాన్ని సమర్పించడంతో ఈ చందనోత్సవం పూర్తవుతుంది. తర్వాత ఏడాది మొత్తం అదే రూపంలో స్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఉత్సవంలో లక్షలాదిగా భక్తులు పేర్కొంటారు.

# అమ్మ ఒడి పోస్టర్ ఆవిష్కరణ

- ఏటా 15,000/- రూ చొప్పున పంపిణీ .. డ్రాప్ ఔట్స్ నిర్మూలనకు కృషి
- ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో చదివే వారికీ వర్తింపు
- అమ్మ ఒడికి విశేష ప్రచారం అవసరం
- ప్రొఫెసర్ పెటేటి ప్రేమానందం



ఆంధ్ర విశ్వవిద్యాలయంః అమ్మఒడి పథకం యొక్క ఆవశ్యకతను వివరించడానికి వైస్సార్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ హైస్కూల్‌లో అమ్మ ఒడి ప్రచార పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ పెటేటి ప్రేమానందం హాజరయ్యారు. అనంతరం వైస్సార్ విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ చదువుకోలేకపోతున్నామని భాదతో పిల్లలు, చదివించలేకపోతున్నామని బాధతో తల్లితండ్రులు చనిపోవడాన్ని ప్రత్యక్షముగా పాదయాత్రలో చూసిన వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టి పాఠశాలను జూనియర్ కళాశాలలకు పిల్లలను పంపించే అర్హులైన ప్రతి తల్లికి అమ్మ ఒడి పథకం క్రింద ఏటా 15,000/- రూ చొప్పున అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో చదివే వారికి ఇది వర్తిస్తుంది. అమ్మ ఒడి పథకం ద్వారా డ్రాప్ ఔట్స్ నిర్మూలించబడి అక్షరాస్యత పెరుగుతుందన్నారు. విద్య అభివృద్ధిలో ఆంధ్ర ప్రదేశ్ దేశానికే తలమానికం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రొఫెసర్ ప్రేమానందం అమ్మఒడి పోస్టర్ యొక్క ఆవశ్యకతను వివరించడానికి విద్యార్థులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేసి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఇది నగరంలోని అన్ని స్కూళ్లలో, జూనియర్ కళాశాలలో పోస్టర్లు అంటించి సదస్సులు నిర్వహించి అమ్మఒడి పథకం గురించి తెలియజేస్తామన్నారు.

ఈ కార్యక్రమానికి వైస్సార్ విద్యార్థి విభాగం శాఖ అధ్యక్షుడు దీ. మోహన్ రాష్ట్ర కార్యదర్శులు ఎమ్. సురేష్ ఎమ్. కళ్యాణ్ విద్యార్థి నాయకులు కె.ధీరజ్, త్రినాథ్, కుమార్ మరియు ఏయూ స్కూల్ ప్రిన్సిపాల్ మంగతాయారు, షేక్ ఖాజా దయ సాక్షి మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.








విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి వారిని దర్శించి ఆశీస్సులు పొందుతున్న ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెళ్ళంపల్లి శ్రీనివాస్

# జిల్లా కేంద్రంలో పరిష్కారం కాని సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చును

**విశాఖపట్నం రేంజ్ డిఐజి కాళిదాసు వెంకట రంగారావు**



విశాఖ క్రైంః రేంజ్ పరిధిలో గల విశాఖపట్నం , విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలలో నివసిస్తున్న ప్రజల ఫిర్యాదులు సంబంధిత పోలీసుస్టేషన్లలో పరిష్కారం కాని యెడల ఆయా జిల్లా పోలీసు అధికారులను సంప్రదించి, పిర్యాదు చేయవచ్చునని విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్. కాళిదాసు వెంకటరంగారావు ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధికారులను ఇప్పటికే ఆదేశించామన్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలు, వృద్దులు మరియు బలహీన వర్గాల ప్రజలు ఇచ్చే పిర్యాదులు పై సానుకూలంగా స్పందించాలన్నారు. పోలీసుస్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు పట్ల మర్యాదతో వ్యహరించాలని, వారిచ్చే పిర్యాదులును శ్రద్ధతో పరిశీలించాలని , వారి సమస్యలను పూర్తిగా విని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పోలీసు కేంద్రాలలో పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉంటే విశాఖపట్నం రేంజ్ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి సహాయాన్ని పొందాలని డీఐజీ తెలిపారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com